# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 29-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:343 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## నుమాయిష్-2026..

నగరవాసులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే నాంపల్లి ఎగ్జిబిషన్ (నుమాయిష్) తేదీలు ఖరారయ్యాయి. 85వ అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శన-2026 వివరాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు వెల్లడించారు. జనవరి 1న ప్రారంభమయ్యే ఈ ప్రదర్శన, ఫిబ్రవరి 15 వరకు మొత్తం 45 రోజుల పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు.



ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ సబ్ మెరైన్‌లో

## ద్రౌపది ముర్ము

- కల్వరి క్లాస్ సబ్ మెరైన్ లో ప్రయాణించిన రెండో రాష్ట్రపతి
- కరా?టకలోని కార్వార్ నౌకాదళ స్థావరంలో జలాంతర్గామిలోకి ఎంట్రీ
- గతంలో భారత రాష్ట్రపతి హెూదాలో ఈ సబ్ మెరైన్ లో ప్రయాణించిన అబ్దుల్ కలాం

న్యూఢిల్లీ,డిసెంబర్28,(నిజం చెప్తుతాం)
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు ఉదయం నౌకాదళ జలాంతర్గామిలో ప్రయాణించారు. కరా?టకలోని కార్వార్ నౌకాదళ స్థావరానికి చేరుకున్న రాష్ట్రపతి.. నేవీకి చెందిన కల్వరి క్లాస్ సబ్ మెరైన్ 'ఐఎన్ఎస్ వాఘ్‌షీర్' లో ప్రయాణించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంట నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి కూడా ఉన్నారు. కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ లో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము నిలిచారు.



9

రాజకీయాలకు అతీతంగా

# అభివృద్ధి చేసుకుందాం

అభివృద్ధిలో మధిర పట్టణం ఉరకలు పెట్టాలి..

- మధిర నుంచే దేశానికి దిశా నిర్దేశం జరిగింది.
- ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కరెంటు.
- మధిర పట్టణ పేదల ఇళ్లకు త్వరలో భూమి పూజ.
- విద్య, టూరిజం హబ్ గా మధిర నియోజకవర్గం.
- మున్సిపల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

మధిర డీసెంబర్ 28, నిజం చెప్తుతాం
స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు గొప్ప చరిత్ర కలిగిన పట్టణం మధిర.. ఈ పట్టణంలో అభివృద్ధినీ ఉరకలు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. దేశ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగాన్ని కాపాడడానికి 86 మందితో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఏర్పడిన అదుతేమైన రోజు డిసెంబర్ 28 అని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర పట్టణ ప్రజల అవసరాలు డ్రైనేజీ ఇతర ఏ సేవలకైనా మాకోసం ఒక కార్యాలయం ఉంది,సిబ్బంది ఉన్నారు అన్న భావన కల్పించేందుకు ఈ భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. భారత స్వాతంత్ర సమరానికి పునాది పడింది మధిర పట్టణాల్లోనే, స్వాతంత్ర సమరయోధులకు ఆశ్రయము కల్పించింది ఈ పట్టణంలోని అని తెలిపారు.

ఏపీకి ఏడాదిలోనే రూ.9500 కోట్ల

## రైల్వే ప్రాజెక్టులు

- ఏపీలో 8 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయన్న కేంద్ర సహాయ మంత్రి సోమన్న
- హిందూపురంలో వందేభారత్‌కు స్టాపింగ్‌ను ప్రారంభించిన మంత్రి
- రాష్ట్రవ్యాప్తంగా 1,560 కిలోమీటర్ల కొత్త రైల్వే మార్గాల నిర్మాణం కొనసాగుతోందని వెల్లడి



అమరావతి,డిసెంబర్28, (నిజం చెప్తుతాం)
కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో రూ.9,470 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు అనుమతినిచ్చినట్లు కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎనిమిది వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయని, దేశంలోనే తొలిసారిగా హిందూపురంలో తాలూకా స్థాయిలో వందేభారత్‌కు స్టాపింగ్ కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.


శబరిమల క్షేత్రానికి మండల పూజ ఆదాయం

## రూ.332 కోట్లు

- శబరిమలలో ముగిసిన మండల దీక్షా పూజలు
- 30.56 లక్షల మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారన్న ఆలయ బోర్డు ఛైర్మన్
- భక్తులు సమర్పించిన కానుకల రూపంలోనే రూ.83.17 కోట్లు ఆదాయంగా వచ్చినట్లు వెల్లడి




కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో 41 రోజుల పాటు కొనసాగిన మండల పూజ శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసింది. ఈ సమయంలో సుమారు 30.56 లక్షల మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు కె. జయకుమార్ వెల్లడించారు.



కూచిపూడి ప్రదర్శనకు రెండో

## గిన్నిస్ రికార్డు

హైదరాబాద్: గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 5,000 మంది కళాకారులతో పాల్గొన్న భారత్ ఆర్ట్స్ అకాడమీ అతిపెద్ద కూచిపూడి నృత్య పాఠంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించింది. కళా రత్న పసుమర్తి వెంకటేశ్వర శర్మ స్వర పరిచిన 10 నిమిషాల కేదార గౌర తిల్లనతో సహా ముందుగా రికార్డ్ చేసిన పాటలకు ఈ ప్రదర్శన జరిగింది.తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్వహించబడిన ఈ అకాడమీ 2023లో 4,000 మంది కళాకారులతో సాధించిన తన సొంత గిన్నిస్ రికార్డును బద్దలు కొట్టింది. కుచిపూడి కళా వైభవం 2 అనేది గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేయడానికి తాము చేస్తున్న రెండవ ప్రయత్నమని అకాడమీ నిర్వాహకురాలు వసుధ కదిరి తెలిపారు.

తెలంగాణలో రూ.5 లక్షల కోట్ల విలువైన

## భూ కుంభకోణం

- 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటుకు కట్టబెడుతున్నారని విమర్శ
- ఉద్యోగాల కోసం కేటాయించిన భూములను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదన్న కేటీఆర్
- తాము అధికారంలోకి వస్తే ఆ భూములను వెనక్కి తీసుకుంటామని హెచ్చరిక



హైదరాబాద్,డిసెంబర్28,(నిజం చెప్తుతాం)
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల విలువైన 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను అమ్మేస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మరోసారి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు.కరా?టకలోని అత్తిబెలెలో ఇనోసేస్‌కు చెందిన విలువైన భూమిని పురవంకర సంస్థకు రూ.250 కోట్లకు అమ్మడంపై కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం చేసిన ఓ ట్వీట్‌పై కేటీఆర్ స్పందించారు.

డెస్క్ జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయిలో

## న్యాయం చేస్తాం

- బస్ పాస్ లతో సహ ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయిస్తాం
- అవాస్తవాలతో కొందరు తప్పుద్రోవ పట్టిస్తున్నారు
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ




11

హైదరాబాద్:డిసెంబర్28
జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 70 ఏళ్లుగా పాటుపడుతున్న తమ సంఘం డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, బస్ పాస్ లతో సహా అన్ని సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేసేందుకు తాము ప్రభుత్వంతో చర్చించి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారుడెస్క్ జర్నలిస్టులను ఇతర జర్నలిస్టులను తాము వేరుగా చూడడం లేదని, వారికి కూడా బస్ పాస్ లతో సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తప్పకుండా వర్తింప చేయిస్తామని అన్నారు.ఆదివారం బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ముఖ్యుల సమావేశానంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



## వెండి ధగధగలు..

- టెక్ దిగ్గజాలైన యాపిల్, గూగుల్‌ను దాటేసిన వెండి
- ప్రపంచంలో మూడో అత్యంత విలువైన ఆస్తిగా గుర్తింపు
- రెండో స్థానంలో ఉన్న ఎన్విడియాకు అతి చేరువలో వెండి

హైదరాబాద్,డిసెంబర్28,(నిజం చెప్తుతాం)
ప్రపంచంలోని అత్యంత విలువైన ఆస్తుల జాబితాలో వెండి సంచలనం సృష్టిస్తోంది. టెక్ దిగ్గజాలైన యాపిల్, ఆలాబేట్‌లను అధిగమించి మూడో స్థానానికి చేరింది. త్వరలోనే ఎన్విడియా కార్పొరేషన్‌ను కూడా దాటి, బంగారం తర్వాత రెండో స్థానాన్ని దక్కించుకునే దిశగా పరుగులు తీస్తోంది.తాజా గణాంకాల ప్రకారం, వెండి మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.220 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది.

## సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదం

- 54 మంది మృతి కేసులో కీలక పరిణామం
- సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదం కేసులో సిగాచి ఎండీ అరెస్ట్
- దర్యాప్తు జాప్యంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో అరెస్ట్



హైదరాబాద్,డిసెంబర్28,(నిజం చెప్తుతాం)
తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో 54 మంది కార్మికుల ప్రాణాలు బలిగొన్న భారీ అగ్నిప్రమాదం జరిగిన ఆరు నెలల తర్వాత, సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ రాజ్ సిన్హాను పోలీసులు అరెస్ట్ చేశారు.

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలకు

## హాజరుకానున్న కేసీఆర్

- హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్న బీఆర్ఎస్ అధినేత
- పాలమూరు-రంగారెడ్డి పథకంపై పోరాటానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు
- ప్రభుత్వ ఎజెండాను బట్టి వ్యూహం రచించాలని పార్టీ నేతలకు సూచన




హైదరాబాద్,డిసెంబర్28,(నిజం చెప్తుతాం)
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు. రేపటి (డిసెంబరు 29) నుంచి జరగనున్న ఈ సమావేశాలకు తాను హాజరవుతున్నట్లు పార్టీ నేతలతో కేసీఆర్ స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసానికి చేరుకున్నారు.

# మిస్ టీన్ తెలంగాణ ప్రీతి యాదవ్‌కి ఘన సన్మానం



భద్రాచలం డిసెంబర్ 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో మిస్ టీన్ తెలంగాణ -2025 గా విన్నర్ ప్రీతి యాదవ్,కు శ్రీకృష్ణుడు మందిరంలో భద్రాద్రి యాదవ సంఘం అపూర్వంగా స్వాగతం పలుకారు అనంతరం ఘన సన్మాన సత్కారాన్ని అందజేశారు. యాదవ్ సంఘానికి బీసీ సంఘాలకి భద్రాచలనకు,తెలంగాణ రాష్ట్రానికి గొప్ప ఘన కీర్తి సంపాదించిందని మునుముందు ఇంకా అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్నో అవార్డులు గెలుచుకోవాలని కోరుతూ ప్రీతి యాదవ్ చక్కటి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం లో యాదవ్ సంగం అధ్యక్షులు జెట్టి రామకృష్ణ, యాదవ్ సంగం సభ్యులు పాల్గొన్నారు.

# అధికార, ప్రతిపక్షాలు వ్యక్తిగత మాటల యుద్ధంచేస్తున్నారు

**- టిఆర్ఎస్( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



భద్రాచలం డిసెంబర్ 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీలు వ్యక్తిగత మాటల యుద్ధం చేస్తూ కాలయాపన చేస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేటీఆర్ ని ,కెసిఆర్ ని,హరీష్ రావు ని తిడుతూ ఉంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ని కెసిఆర్ ,కేటీఆర్, హరీష్ రావు తిడుతున్నారు. వ్యక్తిగత విమర్శల కంటే పరిపాలన మీద దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీకి మేము సూచిస్తున్నాం. అదేవిధంగా బిఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీకి పరిపాలనలో విమర్శనాత్మకమైన సూచనలు ఇస్తూ ముందుకు పోవాలి తప్ప ఈ విధంగా ఒకరినొకరు ఇష్టం వచ్చినట్లు తిట్టుకొని తెలంగాణ రాష్ట్రం యొక్క పరువును తీయవద్దని టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ హెచ్చరించారుకాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ 420 హామీలను ఇచ్చి ఇప్పుడు బడ్జెట్ లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నదని నరాల సత్యనారాయణ తెలియజేశారు.మహిళలకు 2500 ఇస్తానని చెప్పారు ఇవ్వలేదు. తులం బంగారం ఇస్తామని చెప్పారు ఇవ్వలేదు.రైతుబంధు 15వేల రూపాయలు ఇస్తామని చెప్పారు ఇవ్వలేదు. రైతు రుణమాఫీ రెండు లక్షలు చేస్తామని చెప్పారు అందరికీ చేయలేకపోయారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అవుతాయో లేదో తెలియని అయోమయ పరిస్థితి ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది. గోదావరి జలాల విషయంలో అధికార ప్రతిపక్ష పార్టీలు కలిసి సంయుక్తంగా పోరాటం చేయాలి తప్ప, ఒకరినొకరు విమర్శించుకోవడం సరికాదు. బిజెపి పార్టీ కూడా తెలంగాణలో ఉన్నదా లేదా అనే చందముగానే ఉన్నదిప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వవలసిన బి ఆర్ఎస్ పార్టీ, కుటుంబ కలహాలతో, అవినీతి ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి అవుతూ సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నది. వ్యక్తిగత విమర్శల కంటే అధికార పార్టీ కాంగ్రెస్ ను అసెంబ్లీలో ఇరుకునపెట్టే ప్రయత్నం చేయడం లేదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. ప్రజా సమస్యల పట్ల పోరాటం చేయాలి.ఆ విధంగా చేయకపోవడం వల్ల తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు అధికార ,ప్రతిపక్షాల తీరును చూసి నివ్వరపోవడం తప్ప చేసేదేమీ లేదు. ఇప్పటికైనా అధికార, ప్రతిపక్షాలు ఒకరినొకరు విమర్శించుకోకుండా పరిపాలన మీద ఒకరి సూచనలు మరొకరు పాటిస్తూ ముందుకు పోతే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఝూర ండ్ రాష్ట్రం ఏ విధంగా అమలు చేసిందో అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టి అమలు చేయలేకపోతుందని నరాల సత్యనారాయణ విమర్శించారు బీసీలకు ఆచరణ సాధ్యం కానీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని లేనిపోని ఆశలు కల్పించి ఆదివారం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు.ఇట్లా,ఆచరణ సాధ్యం కానీ హామీలనుంచి ప్రజలను మోసం చేస్తే టిఆర్ఎస్ (డి ) పార్టీగా మేమే ప్రతిపక్షపాత్రను పోషించవలసి వస్తుందని నరాల సత్యనారాయణ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూనెం సీత, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కుమ్మరి బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లం రాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు పాల సృజన, జిల్లా సహాయ కార్యదర్శులు పాల కీర్తన, ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు.

# సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**- 12 వేల రూపాయలు, 50 కేజీల బియ్యం, 2 చీరలు పంపిణీ**

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**



భద్రాచలం డిసెంబర్ 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో మన భద్రాచలం సఖి సభ్యురాలు యాసం.ఈశ్వరమ్మ కుమార్తె భారతి ఇటీవల కాలంలో అకస్మాత్తు గా మరణించడం జరిగింది.రేపు భారతి దశ దినకర్మలు జరుగుచున్నవిసఖి మహిళా మండలి రేపు దశదినకర్మలకు గాను 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం, రెండు చీరలు ఇవ్వడం జరిగినది. సఖి అంటేనే సేవా కార్యక్రమం. సేవా కార్యక్రమం అంటేనే సఖి అని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు సఖి మహిళా మండలిలో 2 వేలకు పైగా కుటుంబాల కు సహాయం చేయడం జరిగినదని, సమీప భవిష్యత్తులో అన్ని రకాలుగా పేదవారిని, వృద్ధులను, వితంతువులను దారిద్ర రేఖకు దిగువున ఉన్నవారిని ఆదుకున్నామని తెలియజేశారు, అనాథ శరణాలయాలను, వృద్ధాశ్రమాలను సందర్శించి వారినికూడా ఆదుకుంటామని నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సఖి సభ్యులు కుంజా రమాదేవి, కొమరం సత్యవతి, తుష్టి లక్ష్మి, తోలెం సంధ్య, తెల్లం రాణి, పాల సృజన తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



నాగారం డిసెంబర్ 28 .నిజం చెపుతాం... ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో నాగారం మండలం నాగారం బంగ్లా చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య మాట్లాడుతూ 1885 నా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది అని అన్నారు. నాడు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందని అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్నీ ఇచ్చిన పార్టీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన పోరాడే పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుబిక్షమైన ప్రజా పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, కన్నె బోయిన వెంకట బిక్షం,నాతి వీరమల్లు,యలమకంటి సోమయ్య,పంది శ్రీను, ముకుందరెడ్డి, గంగి బిక్షం, చిప్పలపెల్లి మధు,సోషల్ మీడియా నియోజక వర్గ కో ఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మోహన రెడ్డి, దశరథ,వెంకటయ్య, యాదగిరి,సర్పంచులు బుక్క శ్రీనివాస్, బయ్యం సుజాత వెంకన్న, కమటం సునీత శ్రీను, నాయకులు చిత్తలూరి ఎల్లయ్య, నాతి శ్రీను, ఉప్పలయ్య, పరుషరాములు, సైదులు, యాకూబ్,వెంకన్న, ఆంజనేయులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 30న దామినేని బోస్ వర్ధంతిని జయప్రధం చేయాలి.

నేరేడుచర్ల, డిసెంబర్ 28 /నిజం చెపుతాం న్యూస్: ఈనెల 30న అమరజీవి కామ్రేడ్ దామినేని బోస్ వర్ధంతిని నిర్వహిస్తున్నందును జయప్రధం చేయాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ ఆదివారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. స్థానిక టౌన్ హాల్ సమీపంలోని బోస్ స్థూపం వద్ద ఉదయం 10 గంటలకు వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బోసన్న అభిమానులు, సానుభూతిపరులు తప్పకు హాజరు కావాలని కోరారు.



# నిషేధిత చైనా మాంజా అమ్మినా కొన్నా కఠిన చర్యలు తప్పవు...

**- నాగారం యస్ ఐ చిరంజీవి**



నాగారం డిసెంబర్ 28. నిజం చెపుతాంసంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం కోసం వాడే నిషేధిత చైనా మాంజా అమ్మిన కొన్న కఠిన చర్యలు తప్పవని నాగారం ఎస్ ఐ చిరంజీవి అన్నారు.ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చైనా మంజా వినియోగిస్తుండటం వల్ల పక్షులు, మూగజీవాలు మనుషుల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోంది ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ కఠిన నిబంధనలు అమలు చేస్తోంది హెచ్చరించారు.చైనా మాంజా దారం గాజు పొడి ఇతర రసాయనాలతో తయారు చేయబడటం వల్ల అత్యంత పదునుగా ఉంటుంది అని అన్నారు . ద్విచక్ర వాహనదారులు, పాదచారుల జాగ్రత్తగా ప్రయాణం చేయాలని సూచించారు.ప్రయాణ సమయంలో చైనా మంజా అడ్డు తగిలితే గొంతు కోసుకుపోయి ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్నాయి అన్నారు అన్నారు.ఆకాశంలో ఎగిరే పక్షులు ఈ దారంలో చిక్కుకుని, రెక్కలు తెగిపోయి మరణిస్తున్నాయి అన్నారు. ఈ ప్లాస్టిక్ నైలాన్ దారం భూమిలో కరగదు దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుంది అన్నారు.ఈ దారం విద్యుత్ తీగలకు తగిలినప్పుడు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ఆలోచించాలని చైనా మంజా నిషేధానికి సహకరించాలని కోరారు.

# ఎ.ఎస్.ఐ. రాములు నాయక్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



నేరేడుచర్ల, డిసెంబర్ 28 /నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న రాముల నాయక్ పదవి విరమణ సందర్భంగా ఆదివారం రోజు సన్మాన కార్యక్రమం ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్వైడ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈనెల 31న పదవీ విరమణ పొందనున్న నేరేడుచర్ల ఏఎస్సై రాములు నాయక్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉ ద్యోగంగా విధులు నిర్వహించే సమయంలో ప్రజలకు సేవ చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పుడే వారి పేరు ప్రజల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రాములు నాయక్ పోలీస్ శాఖలో 41 సంవత్సరాలుగా విదులు నిర్వహిస్తూ ఏ చిన్న పొరపాటు చేయకుండా అనేక పోలీస్ స్టేషన్లలో పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని తెలిపారు. ఆయన పదవీ విరమణ పొందడం బాధగా అనిపిస్తున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అన్నారు. అనంతరం ఆయనను తోటి సిబ్బంది, ఇతర పోలీస్ స్టేషన్ల సిబ్బది, కుటుంబ సభ్యులు శాలవాలతో, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి ఏస్సైలు రవిందర్, కోటేశ్, నరేష్, , రాములునాయక్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ పార్టీ నాయకులు బచ్చలకూరి ప్రకాష్, తాళ్ల సురేష్ రెడ్డి, చింతమల్ల సైదులు, రామావత్ పాండు నాయక్, శంకరాచారి,సిరి కొప్పుల నాగేశ్వరరావు, కొణతం నాగిరెడ్డి, ఇంజమూరి వెంకటయ్య వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది స్నేహితులు పాల్గొన్నారు.




# ఘనంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

**- మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో.**



నేరేడుచర్ల, డిసెంబర్ 28/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆదివారం జరుపుకున్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొణతం చిన్న సీతారాంరెడ్డి పేరబోయిన వీరయ్య,మాజీ సర్పంచ్లు చింతమల్ల సైదులు, జంగిలి వెంకటేశ్వర్లు, ఆకార వెంకటేశ్వర్లు, దేవులపల్లి శంకరాచారి గజ్జల కోటేశ్వరరావు, కొణతం రాంరెడ్డి,ఆదిరెడ్డి, గుంటూరు శ్రీనివాస్ మంగ్యా నాయక్ శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు ఇసాక్, ఇంజమూరి శ్రీకాంత్, వీరబాబు, సాయి, చింతలచెరువు సైదులు,ఉదయ్, శ్రీకాంత్, సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**- మూడున్నర కోట్లతో ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందించాం-**

**- టెక్నాలజీకి అనుగుణంగా ముందుకు సాగాలి-**

**- ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కొరకు కృషి-**

**- ఘనంగా ధి కోదాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం-**

**- రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్-**

**- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు-**

**- పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి-**

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు-**



కోదాడ, డిసెంబర్ 28(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ భరోసా పథకంతో మూడున్నర కోట్ల రూపాయలతో ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు అండగా నిలిచామని తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ధి కోదాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అందరం ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలమని తెలిపారు. వేగంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు క్రియేటివిటీ స్కిల్స్ ను పెంచుకొని వృత్తిలో రాణించాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావులు మాట్లాడుతూ కోదాడలో ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి మంత్రి ఉ త్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా ఫోటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు వనపర్తి వర్మ, ప్రధాన కార్యదర్శి కరీశ స్వామి, కోశాధికారి నక్క సురేష్ బాబు తదితర కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలు,గౌరవ అధ్యక్షులు బొమ్మల వెంకన్న, జూలూరు బసవయ్య, జెమిని నరేష్, పిల్లుట్ల వెంకట్, కలర్ ల్యాబ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

**- ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ-**
**- కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం-**

కోదాడ, డిసెంబర్ 28(నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 22వ వార్డు సాయి నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తూణం కృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించి అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు దేశంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైంది అన్నారు. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టిన పరిశ్రమలు పెట్టిన బ్యాంకులను జాతీయం చేసిన రైతులకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ మతతత్వంతో దేవుళ్ళ పేరిట రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు అనంతరం కేక్ కట్ చేసి



స్వీట్లు పంపిణీ చేసి నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, సీనియర్ తూనం కృష్ణ, పత్తిపాక జనార్ధన్, బాబా, సుందరి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ రెడ్డి, గద్దె రఘు, రాణబోతు సత్యనారాయణ రెడ్డి, వీరబాబు, నవీన్, గోపి రెడ్డి, చల్మారెడ్డి, ఉప్పు నవీన్,వీరారెడ్డి,స్వాతి,ఇందిరా,బోధ సత్యనారాయణరెడ్డి, వెంకట్రావు,సైదులు, భాగం కోటయ్య, కర్ణ గారు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సర్పంచ్.

నాగారం డిసెంబర్ 28. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉయ్యాల జాన్ వెస్లీ కదారు కొమురయ్యల కుటుంబాలను సర్పంచ్ గండమల లక్ష్మయ్య ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల కుటుంబాలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే)

**- భద్రాచలంలో అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కరపత్రం విడుదల**

భద్రాచలం డిసెంబర్ 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే) సందర్భంగా భద్రాచలం పట్టణంలో నిర్వహించనున్న అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కరపత్రాన్ని పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్ గురువారం విడుదల చేశారు. ఈ టోర్నమెంట్ 2026 జనవరి 10, 11,12 తేదీలలో భద్రాచలం పట్టణం,భగవాన్ దాస్ కాలనీలో జరగనుంది.ఈ సందర్భంగా పాకాల దుర్గా ప్రసాద్, మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు ఆకర్షితులై శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తినిపెంపొందించుకోవాలని సూచించారు.ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను సరైన దిశలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.నిర్వాహకులు మాట్లాడుతూ వరసగామూడవ సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ తెలిపిన తేదీలలో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోటీలనుబిబిసి(భద్రాచలం బ్యాడ్మింటన్ క్లబ్ %-%అవుట్‌డోర్) మరియు డిపో యూత్, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ టోర్నమెంట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గవ విభాగాలతో పాటు మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్, ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ వంటి ప్రత్యేక కేటగిరీల్లో విజేతలకు



బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.12,000, ద్వితీయ బహుమతి రూ.8,000, తృతీయ బహుమతి రూ.5,000, నాల్గవ బహుమతి రూ.3,000గా నిర్ణయించగా, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ మరియు ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు రూ.1,000 చొప్పున బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్ ప్రవేశ ఫీజు రూ.800గా నిర్ణయించగా, ఎంట్రీల చివరి తేదీ జనవరి 8గా తెలిపారు.భద్రాచలం మరియు పరిసర ప్రాంతాల బ్యాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, అంబు, పెద్ద నాగ, చిన్న నాగ, తాటి ఉదయ్ (13వ వార్డు మెంబర్), బోళ్ళ కృష్ణ, నారాయణ, డిపో సత్తి, కారం రవితేజ, సవలం వంశీ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# గురువు ఆశీస్సులు పొందిన వాసర్ నూతన సర్పంచ్ విరాధర్ హనుమంతు రావు

సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతి నిధి డిసెంబర్ 28 నిజం చెబుతాం ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామ పంచాయతీ నుండి ఎన్నికలలో గ్రామ సర్పంచ్ గా సానికుడు అయినా బిర్ బ్రదర్ హనుమంతు గారిని ఎన్నుకున్న సందర్భంగా వారి భార్గవి గురు అయిన శ్రీ శ్రీ గురువర్య చంద్రశేఖర్ మహారాజ్ గారినీ తన స్వ గృహం నందు పిలిపించి పాదపూజ చేసి వారి ఆశీర్వాదం పొందారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దల ఆశీర్వాదం గురువుల కృపతో నేను గ్రామ సర్పంచ్ గా ఎన్నిక అయ్యాను ఇప్పటినుండి గ్రామ సమస్యలు అన్ని తీరుస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాడు మెంబర్లు అందరూ పాల్గొన్నారు



# రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 28 నిజం చెపుతాం నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీరామ మందిరంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 51 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు అయ్యప్ప గురుస్వామి కోస్గికర్ శివానంద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవే లక్ష్యంగా అయ్యప్ప సేవ సమితి ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. రక్తదాన శిభిరంకు సహాయ సహకారాలు అందించిన నాగిరెడ్డి, సుశీల మాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ




కార్యక్రమంలో తెలంగాణ ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక సేవకర్త, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓం ప్రకాష్, అలాగే పాండు గురు స్వామి, మధుసూదన్ రెడ్డి గురు స్వామి,సంజయ్ ప్రసాద్ గురు స్వామి, సుబ్బారెడ్డి గురుస్వామి, భూమయ్య గురుస్వామి,దత్తు గురుస్వామి, సంగప్ప గురుస్వామి, వంశీ గురుస్వామి, నాగిరెడ్డి,మదన్ లాల్ తదితర గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సైన్స్ ఫేయిర్ మరియు ఇన్స్పైర్ కార్యక్రమం





డిసెంబర్ 28 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లాలోని సెయింట్ థామస్ హై స్కూల్ లో జరిగే సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశంఆదివారము రోజు నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్ లోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో 29 30 తేదీలలో నిర్వహించు జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ మరియు ఇన్స్పైర్ కార్యక్రమం ఏర్పాటు లపై గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న గారు కార్యక్రమ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఏర్పాట్లను పరిశీలించి సమీక్షించారు.అందరూ బాధ్యతగా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ కార్యక్రమం యొక్క కమిటీలు మరియు వారి బాధ్యతలు కార్యక్రమం నిర్వహణ కోసం వసతుల ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ విధి విధానాలు తెలియజేశారు.

# నూతన సర్పంచ్ అడపా నవీన్ కుమార్ ని సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

నేరడిగొండ డిసెంబర్ 28( నిజం న్యూస్, ప్రతినిధి ): నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ మండలంలోని నక్కల్ వాడ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ అడపా నవీన్ కుమార్, ఉప సర్పంచ్ మాడవి లక్ష్మీ నాగోరావులు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సన్మానించి.ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు గ్రామ పటేల్ అర్క యాదవ్ రావు,దేవీదాస్,రాజు, రమేష్,యాదవ్ రావు, దేవరావు,లక్ష్మణ్,దేవేందర్, పురుషోత్తం, వినాయక్ రావు,మాణిక్ రావు,క్రిష్ణ,రాజ్ కుమార్,నాగేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



# సమాజ అభివృద్ధికై తోడ్పడాలి

నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లు సమాజహితం కోసం పాటుపడాలని సమాజ అధ్యక్షులు సాబ్లే అమర్ సింగ్ అన్నారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మథుర లబాన సమాజానికి చెందిన 11మంది సర్పంచ్ లు, 27మంది ఉప సర్పంచ్ లకు నేరడిగొండ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామ సమీపంలో గల 1008 శ్రీశ్రీశ్రీ గురు సాహెబ్ మందిరంలో మథుర లబాన సమాజ ఆదిలాబాద్ జిల్లా కమిటీ తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... నూతంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు గ్రామ, సమాజ అభివృద్ధి కోసం పని చేయాలని, రాబోవు తరానికి ఆదర్శంగా నిలబడాలని కోరారు. రాబోయే కాలంలో మరింత ఎక్కువ మంది ప్రజాప్రతినిధులుగా ఎదగాలని అన్నారు. నూతన ప్రజాప్రతినిధులు తమ వంతుగా కమిటీకి పూర్తి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. మున్ముందు కమిటీ



తరపున ఉధృతంగా పోరాటాలు చేస్తామని, మన లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రామించిదే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సమాజ నాయక్ లు, కారోబారీలు, సమాజ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం చేసిన మథుర లాభాన జిల్లా సంఘ నాయకులు

**- సమాజ అభివృద్ధికై తోడ్పడాలి**

నేరడిగొండ డిసెంబర్ 28 ( నిజం న్యూస్, ప్రతినిధి ):నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లు సమాజహితం కోసం పాటుపడాలని సమాజ అధ్యక్షులు సాబ్లే అమర్ సింగ్ అన్నారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మథుర లబాన సమాజానికి చెందిన 11మంది సర్పంచ్ లు, 27మంది ఉప సర్పంచ్ లకు నేరడిగొండ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామ సమీపంలో గల 1008 శ్రీశ్రీశ్రీ గురు సాహెబ్ మందిరంలో మథుర లబాన సమాజ ఆదిలాబాద్ జిల్లా కమిటీ తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,నూతంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు గ్రామ, సమాజ అభివృద్ధి కోసం పని చేయాలని, రాబోవు తరానికి ఆదర్శంగా నిలబడాలని కోరారు. రాబోయే కాలంలో మరింత ఎక్కువ మంది ప్రజాప్రతినిధులుగా ఎదగాలని అన్నారు. నూతన ప్రజాప్రతినిధులు తమ వంతుగా కమిటీకి పూర్తి సహాయ,



సహకారాలు అందించాలని కోరారు. మున్ముందు కమిటీ తరపున ఉధృతంగా పోరాటాలు చేస్తామని, మన లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రామించిదే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సమాజ నాయక్ లు, కారోబారీలు, సమాజ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో గురుద్వార్ వీర్ బాల్ దివాస్

డిసెంబర్ 28 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ గురుద్వార్ ఆధ్వర్యంలో ఆదివారము రోజున వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రా%శీ%నాథ్ ప్రసంగిస్తూ దేశంలో మొగలాయిలు దండయాత్ర చేస్తూ ముఖ్యంగా ఔరంగాజేబు హిందువుల మీద విచక్షణ రహితంగా అత్యాచారాలు చేస్తూ గుళ్ళ గోపురాలను కులుస్తూ హిందువులను నరకడం ప్రారంభించడం జరిగింది హిందూ ధర్మ రక్షణకై ఆరోజు సిక్కుల పదవ గురువు గురు గోవింద్ సింగ్ ఔరంగజేబుకు మొగులాయిలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సందర్భంలో గురుగోవింద్ సింగ్ ను మత%శీ% మారిస్తే మొత్తం సిక్కులు మతం మారతారని భావించిన ఔరంగాజేబ్ అతన్ని బంధించే ప్రయత్నం చేయడంతో అతను దొరకకపోవడంతో అతని పిల్లలైనటువంటి జోరవర్ సింగ్ పతే సింగ్ లను తీసుకువచ్చి మీ తండ్రికి బదులు మీరు మతం మారుమని అడిగితే వాళ్ళు ఒప్పుకోక పోవడంతో మా తండ్రి మాదిరిగానే మేము కూడా ధర్మరక్షణకు పాటుపడుతామని చెప్పడంతో వాళ్ళిద్దరినీ అమృత్సర్లో ప్రజల ముందు సజీవంగా గోడ నిర్మించి హతమార్చడం జరుగుతుంది బిజెపి దేశవ్యాప్తంగా వీర్ బాల్ దివసును పార్టీ పరంగా నిర్వహించి వారికి నివాళులు అర్పించడం జరుగుతుంది అంతేకాకుండా కర్తార్పూర్ సాహెబ్ కారిడార్ను వందల కోట్ల రూపాయలతో నిర్మించి సిక్కుల కోసం పాకిస్తాన్లో ఉన్న గురుద్వారాలను సందర్శించే విధంగా మోడీ ప్రభుత్వం కృషి చేయడం జరిగింది పంజాబ్ లో ఉన్న సిక్కు పవిత్ర స్థలాలన్నిటిని పర్యాటక కేంద్రాలుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి తీర్చిదిద్దడం జరుగుతున్నది దేశంలో గురుద్వారాలన్నిటిలో వంట సామాగ్రికి జీఎస్టీని తగ్గించి సిక్కులను ఆదుకోవడం జరుగుతున్నది సిక్కులు హిందువులు వేరు కాకుండా అందరూ ధర్మ రక్షణ కోసం పాటుపడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుద్వారా అధ్యక్షులు గురుదీప్ సింగ్ భాటియా పరంజిత్ సింగ్ బిజెపి సీనియర్ నాయకులు అయ్యన్న గారి భూమయ్య ఆడెపు సుధాకర్ తోట సత్యనారాయణ రచ్చ మల్లేష్ పట్టణ అధ్యక్షుడు కార్తీక్ ప్రధాన కార్యదర్శి శ్రావన్ సిక్కు సోదరులు పాల్గొనడం జరిగింది



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం




ఇచ్చోడ డిసెంబర్ 28,(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేంద్రం లో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ అని స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత దేశ అభివృద్ధి లో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమం లో అయన తో పాటు కాంగ్రెస్ ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి , సర్పంచులు మిశ్రం దేవరావు ,షేక్ యూసుఫ్ కాల రవి, నర్వడే గణపతి, ఏఎంసి వైస్ చైర్మన్ శేష రావు, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ముస్తఫా,ఉప సర్పంచ్ అజీమ్ సుల్తాన్, ఉప సర్పంచ్ పంజాబ్ రావు ఉప సర్పంచ్ విష్ణు, ఆత్మ చైర్మన్ గౌస్, ఇచ్చోడ మండల్ మైనార్టీ చైర్మన్ షేక్ రషీద్, ఇచ్చోడ మండల్ ఎస్సీ సెల్ చైర్మన్ గోవర్ధన్ , ఏఎంసీ డైరెక్టర్ దూదిరాం, మాజీ ఉపసర్పంచ్ షేక్ మహబూబ్,మాజీ ఏఎంసి డైరెక్టర్ కదం శివాజీ గారు షఫీ అహ్మద్ ,మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్, సీనియర్ నాయకులు మునేశ్వర్ కోటేష్, మధుకర్ ,మజీద్ ఖాన్ షేక్,సాదిక్, నడికుంట ఆశన్న,వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ ,బొజ్జ రవి, షేక్ వహీద్ ,కదం శివాసంగెం రమేష్ ,మేస్రం రెడ్డి, షేక్ ఖాయం,తదితరులు పాల్గొన్నారు.

# ఏలేటి రవీందర్ రెడ్డి పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ డిసెంబర్ 28,(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం హైదారాబాద్ లోని యశోద ఆసుపత్రి లో నేరడిగొండ మండల కేంద్రంలోని తేజ పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏలేటి రవీందర్ రెడ్డి కి భుజం శస్త్ర చికిత్స చేసుకున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆస్పత్రికి వెళ్లి వారినీ పరామర్శించారు. అదేవిధంగా ఆయన అరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.వీరితో పాటు బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ , తదితరులు ఉన్నారు.



# నేరడిగొండలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ - ఆడే గజేందర్**

నేరడిగొండ డిసెంబర్ 28(,నిజం న్యూస్, ప్రతినిధి,):నేరడిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నేరడిగొండ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వాన్ని విజయవంతంగా నడుపుతున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరేపల్లి గ్రామస్తులు

నేరడిగొండ డిసెంబర్ 28 నిజం న్యూస్, ప్రతినిధి :నేరడిగొండ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారి సమక్షంలో ఆరేపల్లి గ్రామస్తులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు చేరిన వారిలో ఆడే శ్రీను,శ్రీరామ్,అర్జున్, బలిరాం, కుమార్,జాదవ్ శేఖర్,రాథోడ్ గోవింద్ రావు,సిడం జైతు,గెడం రాజేష్, కుమ్రా మాణిక్ రావు,పురుషోత్తం,లక్ష్మణ్, పద్రం దిగంబర్,మాడావి సురేష్,సిడం దేవురవు, దుర్వ సోనారావు, కిష్టు, విశ్వనాథ్,దేవురవు, భీమ్రావు, ఉయిక లక్ష్మణ్,మనోహర్,మాడావి భూమన్న, మల్కు, తులసీరాం,నాగోరావు, మాణిక్ రావు, శంకర్,యాదవ్ రావు, అజంతా రావు,రాము,అశోక్,నాగేష్,రాములు, దేవురావు,శివాజీ, భీం రావు, జల్పాత్, భీర్సబ్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి అధికార పార్టీలో ఉండటం ద్వారానే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి పీజేఆర్‌కి ఘననివాళి- అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కాంగ్రెస్ పార్టీ మాజీ సి ఎల్ పి లీడర్ పి. జనార్దన్ రెడ్డి 18వ వర్ధంతి సందర్బంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ చౌరస్తా లోని ఆయన చిత్రపటానికి స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ %ౌ%పార్టీ నాయకులు%ౌ %కార్యకర్తలు%ౌ%స్థానిక ప్రజలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పి. జనార్దన్ రెడ్డి చేసిన సేవలు అమూల్యమైనవని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు.. పార్టీకి కష్టకాలం లో అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ బావ జలాన్ని ప్రజల హృదయాల్లో నిలిపిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ చిరస్మరణీయులుగా ఉంటారన్నారు..బి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్, డివిజన్ అధ్యక్షులు మహేందర్, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్,కాంగ్రెస్ యూత్ లీడర్ మహేందర్ ( టీంకు ), మహిళ నాయకులు జయమ్మ, విద్యార్థి నాయకులు, మైనారిటీ నాయకులు ఆజం, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా వేదికగా శేరిలింగంపల్లి డివిజన్ కార్యాలయం..

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**


శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటైన శేరిలింగంపల్లి డివిజన్ కార్యాలయం ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా నిలుస్తుందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. నూతన హంగులతో ఏర్పాటైన డివిజన్ కార్పొరేటర్ కార్యాలయాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు నిర్వహించి పిఏసీ ఛైర్మెన్, నియోజకవర్గ ఎంఎల్ఏ అరికెపూడి గాంధీ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు అయిన ప్రజా వేదిక నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని సమస్యల పరిష్కార దశగా పనిచేస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దరమే లక్ష్యమన్నారు. డివిజన్ పునర్విభజనతో మరింత బాధ్యత పెరిగిందని.. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# వలసపోతున్నమూగజీవాలుజి

యాచారం డిసెంబర్ 28 , నిజం చెపుతాంయాచారం మండలోని చింతపట్ల గ్రామం నుండి గడ్డి లేక గొర్రెల కాపరులు వలస వెళు న్నారు గొర్ల కాపరులకు ఎలాంటి వసతులు గవర్నమెంట్ కల్పించడం లేదు ఇలా ఎన్ని రోజులు ఇంకా వలస బతుకులు ఇంటిని వదిలీ పిల్లల్ని వదిలీ బతుకుదెరువు కోసం జీవాల వెంట ఎండా వాన అనక ఎంతో ఇబ్బంది పడుతున్న గొర్రెల కాపరులు ఈరోజు చింతపట్ల గ్రామం నుండి గొర్రెల కాపరులు తమ గొర్లకు గడ్డి దొరకడం లేదని వలస వెళుతున్న దృశ్యం ఏమ్మ బీరప్ప మాస్క యాదయ్య గొర్రెలు ఈరోజు వలస వెళ్లడం అక్కడ ప్రతి ఎకరానికి ఎంత చొప్పున ఇచ్చి గొర్రెలు మేపడం జరుగుతుంది ఇలా ఎన్నో ఇబ్బందులు పడుతూ ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో గొర్రెల కాపర్లు.



# బోరు మోటర్ కు మరమ్మతులు చేయించిన సర్పంచ్...కోటయ్య

మాడ్గుల డిసెంబర్ 28( నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామపంచాయతీలో 8వ వార్డులో గత కొన్ని నెలలుగా నీటి సమస్య ఉండడంతో పాత బోర్ మోటర్ ను మరమ్మతులు చేయించి సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కాలనీవాసులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డులో తాగునీటికి ఎలాంటి సమస్య లేకుండా అందరికి అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని సర్పంచ్ కోటయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు యాదయ్య,కండె గురువయ్య,బొడ్డు శంకర్,గాదెమోని చంద్రశేఖర్ గౌడ్,పాలకూర్ల మల్లేష్,సలీం వార్డ్ మెంబర్స్ పల్లెటి రాములు, బావండ్లపల్లి నరేష్,జవాజీ శంకర్ యువనాయకులు అశోక్,మల్లేష్, జాంగీర్,సాలయ్య కాలనీ వాసులు సూదిని శ్రీధర్ రెడ్డి,రాంచంద్ర రెడ్డి, రవి చారి,పర్వత్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# భారాస అధినేత కేసీఆర్‌ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్.

**భారాస అధినేత కేసీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈ సందర్భంగా కేసీఆర్ కి కృష్ణుడి ప్రతిమను అందజేత, శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలపై కేసీఆర్ కి వెల్లడి. చిర్రా రవీందర్ యాదవ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న కేసీఆర్, కార్యక్రమాలు బాగున్నాయని చిర్రా రవీందర్ యాదవ్ కు కితాబు పార్టీ కోసం శ్రమిస్తున్న తీరుపై కేసీఆర్ ప్రశంసలు, కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాసదే విజయం భారాస సీనియర్ నేత, శేరిలింగంపల్లి యువనాయకులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి, భారాస అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ను శేరిలింగంపల్లి యువనాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మార్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ కృష్ణుడి ప్రతిమను అందజేశారు. చిర్రా రవీందర్ యాదవ్ యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు బాగుందని సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ పై కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. పార్టీ కోసం శ్రమిస్తున్న తీరు పై కితాబు ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో గట్టిగా పోరాడాలని సూచించారు. భవిష్యత్ లోనూ ఇలానే ముందుకు వెళ్లాలని చిర్రా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ సూచించారని ఆయన తెలిపారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారని వెల్లడించారు. రానున్న అన్ని ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.



# జర్నలిస్టుల హక్కులను హరించే కొత్తజీవో ను సవరించాలి

**- జర్నలిస్టుల్లో చిచ్చు పెడుతున్న అక్రిడేషన్ పాలసీ.**

**జిల్లా కలెక్టరేట్ వద్ద టి యు డబ్ల్యూ జె( హెచ్ - 143 ), టీజేఎఫ్ నిరసన.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన అక్రిడేషన్ విధానం జర్నలిస్టుల మధ్య విభజన తెచ్చేలా ఉందని ఆరోపిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టి యు డబ్ల్యూ జె హెచ్143), తెలంగాణ జర్నలిస్టు ఫోరం సంఘం నాయకులు జిల్లా కలెక్టరేట్ ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులను రెండు రకాలుగా విభజించి, వివక్ష చూపేలా ఉన్న252 జీవోను సవరించి జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాలను అడ్డుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులను హరించే విధంగా జారీ చేసిన జీవో నెంబర్ 252 ను సవరించాలని డిమాండ్ చేశారు దశాబ్దాలుగా క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా నిలుస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కొత్త అక్రిడేషన్ పాలసీ వల్ల అర్హులైన అనేకమంది జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని, ఇది జర్నలిస్టుల ఐక్యతను దెబ్బతీసే కుట్ర అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పద్ధతిలోనే అక్రిడేషన్లు కార్డ్స్ ఇవ్వాలని ఇవ్వకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చ హెచ్చరించారు. తదనంతరం అదనపు కలెక్టర్ శ్రీనుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు అనంతరామ్, ఆనంద్ గౌడ్, అంబాదాస్ టక్, నవీన్, శివ శారీ, రాజశేఖర్, నరసింహ, శ్రీధర్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నారాయణపేట ఇన్చార్జి కలెక్టర్‌గా ప్రతీక్ జైన్



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా ఇంచార్జీ ( ఎఫ్ ఎ సి) కలెక్టర్ గా ప్రతీక్ జైన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ నెల 17 నుంచి వచ్చే నెల (2026 జనవరి) 11 వరకు లాంగ్ లీవ్ పెట్టడంతో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తూ సీ.ఎస్. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27 నుంచి వచ్చే నెల జనవరి 11 వరకు జిల్లా ఇంచార్జీ కలెక్టర్ గా ప్రతీక్ జైన్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

# శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలో అంగరంగ వైభవంగా 'ఫుడ్ ఫెస్టివల్'

**- చిన్నారుల వంటకాలు అమోఘం..**

**- తల్లిదండ్రులకు ఆటలకు ఆకట్టుకున్న వంటకాలు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( నిజం చెపుతాం)స్థానిక శ్రీ నారాయణ పాఠశాల ఆవరణలో శనివారం సాయంత్రం విద్యార్థుల నైపుణ్యాన్ని చాటిచెప్పే విధంగా నిర్వహించిన 'ఫుడ్ ఫెస్టివల్' సందడిగా సాగింది. చిన్నారులు స్వయంగా తయారు చేసిన రకరకాల సాంప్రదాయ, ఆధునిక వంటకాలు అతిథులను కట్టిపడేశాయి. విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించడమే కాకుండా, వాటి ప్రాముఖ్యతను వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను చిన్నారులు ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ ప్రదర్శన చూసేందుకు పట్టణంలోని పుర ప్రముఖులు, విద్యావేత్తలు భారీగా తరలివచ్చారు.కేవలం విద్యార్థులకే కాకుండా, వారి తల్లిదండ్రుల కోసం కూడా పాఠశాల నిర్వాహకులు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల



కరస్పాండెంట్ మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లి దండ్రులు పిల్లల యొక్క వంటకాలను చూసి మంత్రముగ్దులను ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థుల సందడి, తల్లిదండ్రుల కేరింతలతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఇర్విన్ విద్యార్థుల ప్రభంజనం

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు లండం పర్వతాలు..**

మాడ్గుల డిసెంబర్ 28 (నిజం చెపుతాం): రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సూదిని నచికేతి రెడ్డి, ఆకుతోట శివకుమార్, జి మదుల బృందం మొదటి బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగా గత మూడు రోజులుగా డిసెంబర్ 26,27,28 నుండి జరుగుతున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన పి ఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఇర్విన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి టాప్ ప్లేస్ లో నిలిచి మొదటి బహుమతి గెలుచుకున్నారు. రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు రాత పరీక్ష, యాక్టివిటీ టెస్ట్, ఎక్స్పరిమెంట్ టెస్ట్, క్విజ్ నిర్వహణ చేపట్టగా అత్యుత్తమ ప్రతిభ చూపిన ఇర్విన్ విద్యార్థులు మొదటి స్థానంలో నిల్చడం అభినందనీయమని ఆయన అన్నారు.ముగింపు సభలో




పాల్గొన్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్%ు% డి.ఇ.ఓ అశ్వినీ తనజీ వాకడే చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లండం పర్వతాలు విద్యార్థులను వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లండం పర్వతాలు బహుమతి గెలుచుకున్న విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



హుజూర్ నగర్ డిసెంబర్ 28 నిజం చెపుతాం న్యూస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు పార్టీ గుర్తున్న మూడు రంగుల జెండాను ఎగరవేసినారు. పార్టీ ముఖ్య నాయకులంతా కలిసి భారీ కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో దొంగరి వెంకటేశ్వర్లు, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, గెల్లి రవి ఎండి అజీజ్ పాషా, సమెట్ట సుబ్బరాజు,కోడి ఉపేందర్ యాదవ్, కోల్లపూడి యోహను, ఎడవెల్లి వీరబాబు, వల్లభ దాస్ కృష్ణ, సైదా మేస్త్రి, కోతి సంపత్ రెడ్డి ఎండి మన్సూర్ అలీ, గంజి శివ, బుల్లెద్దు జైలు, కంకణాల పుల్లయ్య,పోతన బోయిన రామ్మూర్తి,అట్లూరు హరిబాబు, గొట్టే రామయ్య, చిట్యాల అమర్నాద్ రెడ్డి, బాచి మంచి చంద్రశేఖర్, %ఎం% మజీద్, బెల్లంకొండ శ్రీనివాస్, ముషం సత్యనారాయణ, మేళ్లచెరువు ముక్కంటి, గొట్టుముక్కల రాములు, కస్తాల దిల్లు, కస్తాల సైదులు, సాలిగంటి గణేష్,బొడ్డు గోవిందరావు, ఎర్రంశెట్టి పిచ్చయ్య, పల్లపు పెద్దబ్బాయి, సులువా చంద్రశేఖర్, సంక్రాంతి కోటేశ్వరరావు, బెల్లంకొండ వెంకటనారాయణ, రాయల వెంకటేశ్వర్లు,బచ్చు రామారావు, నేపాల్,ఉద్దండు, షేక్ సోహెల్, దాసరి రాములు, ఉప్పల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ భార్గవ్, కుక్కడుపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# "ఎన్.ఎస్.ఎస్. అడ్వెంచర్ క్యాంప్ ముగించుకున్న ఆర్జీయుకేటి విద్యార్థి బృందం"



డిసెంబర్ 28(నిర్మల్ జిల్లా ప్రజలు నిజం చెపుతాం) యువతను సాహసం, సేవ ద్వారా శక్తివంతంగా తీర్చిదిద్దడానికి "అటల్ బిహారీ వాజపేయి మౌంటెనీరింగ్, అల్లాయిడ్ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్, పొంగ్ డామ్, హిమాచల్ ప్రదేశ్" తలపెట్టిన శిబిరానికి ఎన్నికైనరాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ బాసర విద్యార్థి బృందం ఈ నెల 15 నుండి 24 వరకు జరిగిన హిమాచల్ ప్రదేశ్‌లోని ఎన్.ఎస్.ఎస్. అడ్వెంచర్ క్యాంప్ ను విజయవంతంగా ముగించుకుంది. ఈ ఏడాది ఆర్జీయూకేటీ బాసర నుండి ఐదుగురు ప్రతిభావంతులైన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్‌కే. ప్రవలిక, బి. వీర మల్లేశ్వర్, కే. సాయి రాహుల్, ఎన్. శివాంశ, మరియు ఎమ్. స్వాతి ప్రతిష్టాత్మకమైన ఈ క్యాంపులో పాల్గొన్నారు. వీరితో పాటు ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎస్. శ్రవణ్ కుమార్ కూడా క్యాంపుకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల నుండి కూడా జట్లు పాల్గొన్నాయి. పొంగ్ డామ్, హిమాచల్ ప్రదేశ్ లోని ప్రకృతి సుందరమైన వాతావరణంలో నిర్వహించబడిన ఈ క్యాంపులో, వాలంటీర్లు వివిధ అడ్వెంచర్ స్పోర్ట్స్, సాంస్కృతిక




కార్యక్రమాలు, టీమ్‌బిల్డింగ్ వ్యాయామాల్లో పాల్గొన్నారు. నాయకత్వం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేయడం, ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడం నేర్చుకున్నామని విద్యార్థి బృందం తెలిపింది.ఈ క్యాంప్ ఒక వ్యక్తిగత అభివృద్ధి ప్రయాణంగా నిలిచింది, ఇది వాలంటీర్స్‌లో సామాజిక దృక్పథాన్ని, సేవాయాత్రకు సంబంధించిన దృఢమైన భావనను పెంపొందించింది. ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ముగించుకొని వచ్చిన విద్యార్థి బృందానికి ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ టి. రాకేష్ రెడ్డి, డాక్టర్ ఎస్ శ్రవణ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం

**- ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.**

**- కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం.**




పాలేరు, నేలకొండపల్లి. డిసెంబర్ 28(నిజం చెపుతాం) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పసుపులేటి శ్రీలత ముఖ్య అతిథులుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు దేశంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైంది అన్నారు. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టిన పరిశ్రమలు పెట్టిన బ్యాంకులను జాతీయం చేసిన రైతులకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ మతతత్వంతో దేవుళ్ళ పేరిట రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల స్థాయిలో గల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, వివిధ హోదాలలో ఉన్న మాజీ, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పాలేరు డివిజన్ వర్క్ షాప్ కు హాజరుకానున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



తిరుమలాయపాలెం డిసెంబర్ 28 నిజం చెప్పుతం న్యూస్,, డిసెంబర్ 30వ తేదీన సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిండిప్రోలు గ్రామంలో పాలే డివిజన్ వర్క్ షాప్ పాల్గొంటారని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు ఆదివారం పిండిప్రోలు గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం రామనబోయిన రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొని మాట్లాడుతూ ఈనెల 30వ తారీఖున కేశవపురం క్రాస్ రోడ్ అనూష ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారు సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నా నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్ పొన్నం వెంకటేశ్వరరావు బుగ్గవిటి సరళ పాల్గొంటున్నారు శ్రీను మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో గ్రామపంచాయతీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు ఎన్నికల్లో ఎంతో కష్టపడి స్వల్ప తేడాతో ఓడిపోయిన అభ్యర్థులు కూడా ఈ సమావేశాలలో పాల్గొంటున్నారని మీరందరి కూడా అభినందన సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ముందుగా అమరవీరుల స్తూపం దగ్గర నుంచి ఫంక్షన్ హాల్ వరకి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారని ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త పప్పుల ప్రసాద్ దొండేటి నిర్మల్ రావు దొడ్డ లింగస్వామి సర్పంచ్ కామల్ల వీరభద్రం పిట్టల పాపారావు రామన బోయిన రవి పప్పుల ఉపేందర్ చామకూరి ఉపేందర్ గజ్జల సుందరయ్య చామకూరి వీరన్న తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ కాంగ్రెస్ అగ్ర నాయకుల వరుస పర్యటనలతో సంతోషంలో ఉప్పొంగిన నేలకొండపల్లి

పాలేరు, నేలకొండపల్లి. డిసెంబర్ 28 ( నిజం చెపుతాం న్యూస్ ) 27-12-2025న ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ అగ్ర నాయకుల వరుస పర్యటనలతో నెలకొండపల్లి మండలం ఎంతో సంతోషంగా ఉప్పొంగిపోయింది. ఇది క్షేత్రస్థాయి కార్యకర్తలకు అత్యున్నత గుర్తింపు దక్కిన సందర్భాన్ని సూచిస్తుంది. ఒకవైపు, మన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని నివాసానికి వచ్చి ఎన్నో ఏళ్లుగా నిస్వార్థంగా పార్టీకి సేవలందిస్తున్న కుటుంబాన్ని గుర్తించి చురుకైన అనుబంధాన్ని బలోపేతం చేశారు. దీనిపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేయగా, మన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకురాలు పసుపులేటి శ్రీలత ఇంటికి విచ్చేశారు. ఈ రెండు కీలక పర్యటనలుడీసీసీ అధ్యక్షుడు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ వంటి నాయకుల భాగస్వామ్యంతో కేవలం మర్యాదపూర్వక పరామర్శలు మాత్రమే కాకుండా, సంస్థాగత నిర్మాణంపై అగ్ర నాయకత్వం. చూపుతున్న శ్రద్ధకు నిదర్శనంగా నిలిచి, మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని, బలాన్ని, పెంపొందించే కీలక పరిణామంగా మారింది. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల ప్రజానీకం, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ఒక పండగ వాతావరణాన్ని కనులారా చూసే భాగ్యం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు.







# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టికి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి స్వాగతం పలికిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ.

పాలేరు, కోనాయిగూడెం ( అనంత నగర్). డిసెంబర్ 28 ( నిజం చెపుతాం న్యూస్ ) 27-12-2025 న ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం అనంతనగర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, మరియు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పూల మాలలు వేసి,స్వాగతం పలికిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి.

**- పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**



పాలేరు, కోనాయిగూడెం ( అనంత నగర్ ) డిసెంబర్ 28 ( నిజం చెపుతాం న్యూస్ )27-12-2025 న ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం అనంతనగర్ గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభించి, ఖమ్మం రూరల్ మండలం కమాంచికల్ గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మరియు మండల స్థాయి వివిధ హోదాలలో ఉన్న మాజీ మరియు ప్రస్తుత చైర్మన్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అఖిలపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఆలయానికి భక్తుల తాకిడి





**-క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు**

**-ఆలయంలో నిత్యరాధనలు**

యాదగిరిగుట్ట,డిసెంబర్28(నిజంచెపుతాం)ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి.వరుస సెలవులు ఆదివారం సెలవురోజు కావడంతోయాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది.ఉదయం నుంచే భక్తులు తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.ధర్మ దర్శనం.రెండున్నర గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనం. గంటన్నర సమయం పడుతోంది...వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# ఘనంగా రజక ఆత్మీయ సమ్మేళనం







**- ఐక్యతతోనే రజకుల భవిష్యత్తు**

**- ఆర్టీవో ఎం.వి.ఐ వెంకట పుల్లయ్య**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు మండలం లోని సమ్మక్క సారక్క వద్ద రజక కులస్తులు ఐక్యంగా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎం.వి.ఐ) సంగం వెంకట పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం తోగ్గుడెం సమీపంలోని శ్రీ సమ్మక్క%-%సారక్క ఆలయం వద్ద మణుగూరు మండల రజక కుటుంబాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం (వన భోజనాలు) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 1200 మంది రజకులు భారీగా హాజరై ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమానికి ముందు పీవీ కాలనీ క్రాస్ రోడ్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ,రజకులు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో మరింత ముందుకు రావాలని, ప్రతి ఏడాది ఇలాంటి సమ్మేళనాలు నిర్వహిస్తూ పరస్పర కష్టసుఖాలను పంచుకోవాలని సూచించారు. ఐక్యతే రజకుల అభివృద్ధికి మూలమని ఆయన స్పష్టం చేశారు.సమ్మేళనంలో మిమిక్రీ, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఐక్య కార్యక్రమాలు కొనసాగించాలని పలువురు వక్తలు ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోచిటికెన భాస్కర్, పున్నం భిక్షపతి, వల్లంకొండ అప్పయ్య, పున్నం ఉమామహేశ్వరరావు, తనకం ముజాకర్, పొనగంటి కృష్ణ, రాపర్తి శ్రీహరి, అక్కినపల్లి సత్యనారాయణ, సట్టు యాకయ్య, పొన్నా కనకయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్, ఆర్. రామ్మూర్తి, ఖంభంపాటి శ్రీనివాసరావు, చామంచుల శ్రీను, ఘంటసాల శ్రీను, నిమ్మల భాస్కర్, గంగాధర్, యాదగిరి, కుమ్మరికుంట్ల వెంకట సోములు అక్కినపల్లి వెంకటేశ్వర్లు అక్కినపల్లి ఏక స్వామి ఐతరాజు మధు ఐతరాజు సాయికుమార్ కుమ్మరి కుంట్ల ఉదయ్ కుమార్ పగిళ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**- సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ జే. జగన్**



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్28,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలం,న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై జగన్ పత్రికా ముఖంగా తెలియజేశారు.ఈ నేపథ్యంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.వేడుకలను కుటుంబ సమేతంగా,ఇళ్లలో సంతోషంగా నిర్వహిం చుకోవాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,ట్రిపుల్ రాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్,దాడులు, బెదిరింపులకు పాల్పడడం,రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు.మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.ముందుగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ జగన్. ఈ కార్యక్రమంలో నారాయణపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

# డిండి మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

డిండి డిసెంబర్ 28, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రములో నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథులు డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమీది సాయి. నూతన సర్పచ్ లు %ఉ% ఉపసర్పంచ్ లు, వార్డుమెంబర్లు మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాడ్గుల మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం పై ధర్నా



మాడ్గుల డిసెంబర్ 28 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో కూలీలకు కోత పెట్టడం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి తగదని మాడ్గుల మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఉపాధి అవకాశాల కోసం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి స్వాతంత్ర్య పోరాట యోధుడు,భారత జాతి పిత మహాత్మా గాంధీ పేరు పెట్టారు.ఇది జీర్ణించుకోలేని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆ మహనీయుని పేరు తొలగించడం తగదని వారు అన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించి కూలీలకు పనులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల ఉపసర్పంచ్ సూదిని శరత్ రెడ్డి, అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కాసా అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కాస సత్యనారాయణ, మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, పులి కంటి సైదులు, యాదయ్య,రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ధ్వంసమైన పైపులైన్లు,మరుగుదొడ్ల పనుల ప్రారంభం

**- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి**

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్28,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్ల లకు నీటి సౌకర్యం సరిగా లేకుండా ధ్వంసమైన పైపులైను ఆదివారం స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి దృష్టికి రాగా వాటిని పరిశీలించి వెంటనే మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు,ఆసుపత్రి సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండాలని వసతులు కల్పించారు. 2,000 లీటర్ల సామర్థం గల వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,మాజీ ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య,వార్డు సభ్యులు మందు గుల బాలకృష్ణ,పందుల యాదగిరి, సూరపెల్లి వెంకటేష్,మహమ్మద్ అలీమా యూసుఫ్,చిలువేరు రమాదేవి శంకర్,పట్నం బాలకృష్ణ గౌడ్,సింగపంగ ప్రశాంతి రమేష్,సింగం బిక్షపతి,నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు,పాల్గొన్నారు.









# సామాజిక మార్పు దిశగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ..



శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సామాజిక సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతర ప్రజాసేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ తన అంకితభావాన్ని మరోసారి చాటింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 2026 సంవత్సర క్యాలెండర్ ను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారికంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పల్లె నుంచి పట్టణ స్థాయి వరకు సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో ఫలాల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు (మెగా మెడికల్ క్యాంపులు) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, కే.వి. రావు, జాన్హవి, రాహుల్, సీతారాం, కృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రత్నచారి, వినోద్, వినయ్, సాయి నిఖిల్, రాజేష్, శివ, ఢిల్లీ సాయి, సంజయ్, నందు, అంజి (టి.ఎన్. నగర్), వివేక్, గుండప్ప, గోపీ, ప్రసాద్, రాజు, రాంచందర్, గురువు, దేవేందర్, నాని, దినేష్ గౌడ్, కార్తిక్, కేశవ రావు, మూర్తి , శ్రీకాంత్, సరార్, నరేష్, స్వామి, అనిల్, భాస్కర్, నాయుడు, సత్య, పండు, విశాల్, సాయి, వాసు, శంకర్, సుబ్బారాయుడు, గోపీనాథ్, సుబ్బారెడ్డి, రత్నాకర్, వెంకటేశ్వర రావు, వీరభద్ర రావు, వెంకట్ నాయుడు, నవీన్, బాల మురళి, శ్రీనివాస్, చిరంజీవి, సతీష్, సుబ్బు, ధర్మ, శ్రీకాంత్ రెడ్డి, ప్రణీత్, శ్రీకాంత్ కొమ్మినేని, రవి, హనుమంత్, గీత, రామ, కోటేశ్వరరావు, శివాజీ, బుచ్చిబాబు, వంశీ కృష్ణ, సర్దార్, హరి, అరవింద్, విజయ్ మియాపూర్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# దుప్పట్ల పంపిణీ

వలిగొండ డిసెంబర్ 28 (నిజం చెపుతాం) హైదరాబాద్ వాస్తవ్యులు లావణ్య-సతీష్ చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో మండలంలోని గురునాథ్ పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన 30 మందికి ఆదివారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ముందుండి సహకరించిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్క స్వామికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహ, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ సబ్ మెరైన్ లో ద్రౌపది ముర్ము

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు ఉదయం నౌకాదళ జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరానికి చేరుకున్న రాష్ట్రపతి.. నేవీకి చెందిన కల్వరి క్లాస్ సబ్ మెరైన్ 'ఐఎన్ఎస్ వాఘ్‌షీర్' లో ప్రయాణించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంట నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి కూడా ఉన్నారు. కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ లో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము నిలిచారు. గతంలో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఉన్న సమయంలో కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ లో ప్రయాణించారు. ఇదిలా ఉండగా, ద్రౌపది ముర్ము ఇటీవల హర్యానాలోని అంబాలా ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ను సందర్శించిన విషయం తెలిసిందే. అక్కడ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానం రఫేల్ లో ఆమె ప్రయాణించారు.

# ఘనంగా మన రజక ఆత్మీయ సమ్మేళనం







**- ఐక్యతతోనే రజకుల భవిష్యత్తు**

**- ఆర్టీవో ఎం.వి.ఐ సంగం వెంకట పుల్లయ్య**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఎ డిసెంబర్ 28 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని సమ్మక్క%-%సారక్క ఆలయం సమీపంలో రజక కులస్తులు ఐక్యంగా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ (ఎం.వి.ఐ) సంగం వెంకట పుల్లయ్య పిలుపునిచ్చారు.ఆదివారం తోగ్గుడెం సమీపంలోని శ్రీ సమ్మక్క%-%సారక్క ఆలయం వద్ద మణుగూరు మండల రజక కుటుంబాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రజక ఆత్మీయ సమ్మేళనం (వన భోజనాలు) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 1200 మంది రజకులు భారీగా హాజరై ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమానికి ముందు పీవీ కాలనీ క్రాస్ రోడ్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ,రజకులు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో మరింత ముందుకు రావాలని, ప్రతి ఏడాది ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ పరస్పర కష్టసుఖాలను పంచుకోవాలని సూచించారు. ఐక్యతే రజకుల అభివృద్ధికి మూలమని ఆయన స్పష్టం చేశారు. సమ్మేళనంలో నిర్వహించిన మిమిక్రీ, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఐక్య కార్యక్రమాలు కొనసాగించాలని పలువురు వక్తలు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రజక ఐక్యవేదిక సభ్యులు మరియు కార్యక్రమానికి సహకరించిన మీడియా మిత్రులను ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. రజకుల ఐక్యతను సమాజానికి చాటి చెప్పడంలో మీడియా పాత్ర అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోచిటికెన భాస్కర్, పున్నం భిక్షపతి, వల్లంకొండ అప్పయ్య, పున్నం ఉమామహేశ్వరరావు, తనకం ముజాకర్, పొనగంటి కృష్ణ, రాపర్తి శ్రీహరి, అక్కినపల్లి సత్యనారాయణ, సట్టు యాకయ్య, పొన్నా కనకయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్, ఆర్. రామ్మూర్తి, ఖంభంపాటి శ్రీనివాసరావు, చామంచుల శ్రీను, ఘంటసాల శ్రీను, నిమ్మల భాస్కర్, గంగాధర్, యాదగిరి, కుమ్మరికుంట్ల వెంకట సోములు, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, అక్కినపల్లి ఏకస్వామి, ఐతరాజు మధు, ఐతరాజు సాయికుమార్, కుమ్మరికుంట్ల ఉదయ్ కుమార్, పగిళ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీటి మెయిన్ పైపులైను లీకేజీ సమస్య పరిష్కారం దిశగా





సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 28,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం సర్పంచ్,ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి ఆదేశానుసారం నారాయణపురం మండల కేంద్రంలోని హాస్పిటల్ రోడ్డు మెయిన్ సాగర్ పైపులైను గత రెండు సంవత్సరాలుగా పగిలిపోయి నీరు వృధాగా పోవడం జరుగుతుంది.ఈ నేపథ్యంలో నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి,ఉప సర్పంచ్ పల్ల మల్లారెడ్డి, వార్డు మెంబర్లతో కలిసి సాగర్ నీటి మెయిన్ పైప్ లైన్ పనులను సందర్శించారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య,నారాయణపురం గ్రామ ఉప సర్పంచ్ పల్లె మల్లా రెడ్డి,వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ,పందుల యాదగిరి,సురపల్లి వెంకటేష్,మహమ్మద్ అలీమా యూసుఫ్,చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్,సింగపంగా ప్రశాంతి రమేష్,సింగం బిక్షపతి, తదితరులు,పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ అకాల మరణం



వలిగొండ డిసెంబర్ 28 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్ గుండె పోటుతో శనివారం రాత్రి మృతి చెందారు. గుండు కృష్ణ గౌడ్ నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం నిరంతరం పోరాటం చేశారు. బీసీల రాజ్యం లక్ష్యంగా అనేక పోరాటాలు చేశారు. సుమారు 7సంవత్సరాల నుండి బహుజన సమాజ్ పార్టీలో అంచెలంచెలుగా పని చేస్తూ బీసీ లకు రాజ్యాధికారం ఎంత అవసరమో తెలియజేస్తూ పార్టీ నిర్మాణం చేయడం జరిగింది. అలాగే సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లారు. ఆయన చేసిన సామాజిక సేవలు మరువలేనివి. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వందల మందికి కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. ఆయన కంటి ఆపరేషన్లు చేయించడం వల్ల కంటి చూపు పొందిన వారు తన అకాల మరణ వార్త తెలియగానే కన్నీరు మున్నీరు అయ్యారు. పార్టీ శ్రేణులు సైతం కన్నీటి సంద్రంలో మునిగారు. త్వరలో సంతాప సభ నిర్వహించి తాను చేసిన సేవలను గుర్తుచేస్తామన్నారు.అంతిమ యాత్రలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కొప్పుల వెంకట్ రెడ్డి



మోటకొండూరు: డిసెంబర్28(నిజం చెపుతాం) మోటకొండూరు మండలంలోని కొండాపూరం సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డిని మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు కలిసి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఏకగ్రీవంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...తనపై నమ్మకంతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎంపిక చేసినందున తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని,తన ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్కౌంటర్లో మరణించిన పాక హనుమంతు మాతృదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మునుగోడు డిసెంబర్ 28 (నిజం న్యూస్): ఇటీవల ఒరిస్సా రాష్ట్రంలో పోలీసుల బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన పాక హనుమంతు ఆలియాస్ గణేష్ మృతదేహాన్ని ఆయన స్వగ్రామం నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు... అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో నల్లగొండ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో నాకు జూనియర్గా హనుమంతు ఉన్నాడని తెలిపారు. హనుమంతు నేను పిడిఎస్యు విద్యార్థి సంఘంలో పనిచేశామని గుర్తు చేసుకున్నారు. హనుమంతు పీడిత ప్రజల కోసం తుది శ్వాస విడిచి వరకు కృషిచేసిన గొప్ప మహానీయుడని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం ఖగర్ పేరుతో నక్సలైట్లను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యలను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఖండించారు. పేద ప్రజల కోసం పనిచేస్తున్న మావోయిస్టులను అరెస్టు చేసి జనజీవన స్రవంతిలో కలిపి విధంగా కృషి చేయాలి తప్పు.. ఎన్కౌంటర్లు చేసి ప్రాణాలు తీయడం కేంద్ర ప్రభుత్వానికి సబబు కాదని అన్నారు. యావత్తు ప్రజానీకం ప్రజల కోసం పనిచేసిన నాయకులను ఎప్పటికీ తమ గుండెల్లో పెట్టుకుంటారని తెలిపారు...

## రోడ్లు మరమ్మతులు సొంత ఖర్చులతో చేయిస్తున్న వార్డ్ నెంబర్ ఆనగంటి కృష్ణ



మునుగోడు డిసెంబర్ 28 (నిజం న్యూస్): మునుగోడు మండలం పలివెల గ్రామంలో మూడో వార్డు గ్రామ ప్రజలు గత 25 సంవత్సరాలు నుండి దాడి జితేందర్ రెడ్డి ఇంటి నుండి కొండోజు సత్యనారాయణ ఇంటి వరకు రాకపోకలు బందు కావడంతో మూడో వార్డ్ నెంబర్ ఆనగంటి కృష్ణ కి వార్డు ప్రజలు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి తమ సొంత ఖర్చులతో జెసిబి తో రోడ్డు మరమ్మతులు వెంటనే చేయించారు మూడో వార్డు ప్రజలు మూడో వార్డు నెంబర్ ఆనగంటి కృష్ణకు ఉపసర్పంచ్ కి వార్డ్ నెంబర్లకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, ఉప సర్పంచ్ సునీత సైదులు, వార్డ్ నెంబర్లు కొండూరి మాధవి మల్లికార్జున్, గోస్కొండ మల్లేష్, నాయకులు దాడి జితేందర్ రెడ్డి, సొల్లేటి నరసింహ చారి, పులిపాటి బిక్షం, దాడి రాజేందర్ రెడ్డి, మాధగోని శేఖర్, మార్త సత్తిరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## మునుగోడులో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మునుగోడు డిసెంబర్ 28 (నిజం న్యూస్): మన నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు మునుగోడు మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, జిల్లాయూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 5 నూతన అధ్యక్షుడిగా కొండ నవీన్ గౌడ్

**- త్వరలో 2026 ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 5**



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 28,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం,గత 4 సంవత్సరాలుగా ప్రతి సంక్రాంతి పండగకు నిర్వహిస్తున్న సంస్థాన్ నారాయణపురం ప్రీమియర్ క్రికెట్ లీగ్ కు సహకరిస్తున్న నారాయణపురం సర్పంచ్, ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహహ్మ,సహకారంతో ఎస్ఎన్ పిఎల్,వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు,అధ్యక్షతన దిగ్విజయంగా ఎంతో బ్రహ్మాండంగా నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహంతో క్రీడా పోటీలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటూ ఈరోజు ఎస్ ఎన్ పి ఎల్ కమిటీ సభ్యుల తో మీటింగ్ ఏర్పాటు చేసుకోని 2026 ఎస్ఎంపిఎల్ సీజన్ 5 వ,అధ్యక్షుడిగా కొండ నవీన్ గౌడ్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం నూతన అధ్యక్షుడు కొండ నవీన్ గౌడ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు,కమిటీ సభ్యులు.అనంతరం అధ్యక్షులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే 2026,ఎస్ఎన్పిఎల్,సీజన్ 5 షెడ్యూల్ ని తెలుపుతామని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ ఎన్ పి ఎల్ కమిటీ సభ్యులు కొండ శ్రీకాంత్ గౌడ్,సురపల్లి వెంకటేష్,దూసరి నారాయణ,పల్లె ఆనంద్ గౌడ్,పెద్దగొని రాజు,చెరుకుపల్లి భాస్కర్,క్యూ న్యూస్ పత్రికా విలేఖరి గంగపురం సాయి, రిపోర్టర్ సింగం కృష్ణ,కొప్పు రామకృష్ణ,మోగుదాల ప్రదీప్,మిరియాల శ్రీహరి,కడారి యశ్వంత్,చెరుకుపల్లి శ్రీకాంత్,వినుకొండ అజయ్,దేవరకొండ కార్తీక్, కట్ట నవీన్,బల్లెం జస్వంత్ తదితరులు,పాల్గొన్నారు.

## ఘనంగా హజ్రత్ ఖాజా సయ్యద్ షా యూసుపొద్దిన్ దర్గా 77వ ఉర్సె షరీఫ్ గంధోత్సవం, ద్విపారాధన






డిండి డిసెంబర్ 28, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలోని శ్రీ హజ్రత్ ఖాజా సయ్యద్ షా యూసుపొద్దిన్ దర్గా 77వ ఉర్సె షరీఫ్ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా విద్యుత్ దీపాలు, పూల మాలల అలకరణతోపాటు భక్తి పాటల నడుమ గంధాన్ని తీసుకెల్లి స్థానిక మహబూబ్ సుహానీ వద్ద ఫాతియాలు నిర్వహించిననంతరం గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ భక్తు లు దర్గాకు చేరుకున్నారు. దర్గాకు దట్టీలు పూల చాదర్లు, మాలిదా, బెల్లం పానియాలు సమర్పించి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు మరియు నేడు దర్గా వద్ద అన్నదానము, ఖావాలి, ద్విపరాధన కార్యక్రమము నిర్వహించడము జరిగింది ఈ కార్యక్రమంలో డిండి గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి, ఉప - సర్పంచ్ మహమ్మద్ కౌసర్ రశీద్, దర్గా పీఠాధిపతి సయ్యద్ షర్ఫొద్దిన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డి వి ఆర్, మండల యూత్ అధ్యక్షుడు గడ్డమీది సాయి, అబ్దుల్ ఖాదర్, కలీమ్, శైఖ్ రహీమ్, దామోదర్, పొలం లక్ష్మణ్, వావిలా సాలయ్య, బాబా, వెంకటయ్య, చాంద్ పాషా, చంద్రయ్య, నారయ్య, గంగాధర్, బాలస్వామి, మల్లయ్య, యాదగిరి, సైదులు, కర్ణాకర్రెడ్డి, మోసిన్, మణెమ్మ, పార్వతమ్మ, వెంకటమ్మ, చంద్ర కళ, అనసూయ, శాంతమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా పార్టీ ఆవిర్బావ వేడుకలు



తంగళ్లపల్లి, డిసెంబర్ 28, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజును పురస్కరించుకొని పార్టీ జెండాను ఎగరవేసి వేడుకలు నిర్వహించడం జరిగింది.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ,1885 డిసెంబరు 28 న స్థాపితమైన ఈ పార్టీ ఆసియా, ఆఫ్రికాల్లో విస్తరించిన బ్రిటిషు సామ్రాజ్యంలో ఉద్భవించిన తొట్టతొలి ఆధునిక జాతీయవాద పార్టీ.1920ల నుండి మహాత్మా గాంధీ నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ భారత స్వాతంత్ర్యోద్యమంలో అగ్రభాగాన నిలిచి పోరాడింది.భారతదేశ ఖ్యాతిని నలుమూలల వ్యాపింపజేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో దోషం చేసిందని, ఎంతో మంది మేధావులను విద్యా వంతులను ఈ దేశ ప్రధానులుగా రాష్ట్ర ముఖ్య మంత్రులుగా అందించిన ఘనమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ దేశ ఆర్థిక రంగం రైతు సంస్కరణ చట్టాలు విద్యా హక్కు చట్టాలు, ఉపాధి హామీ చట్టాలు, ఎన్నో ఉపాధి సంస్కరణలు ఈ దేశానికి అందించడం జరిగింది రాహుల్ గాంధీ గారు ప్రధాని అయేంత వరకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ నాయకులు, నూతన సర్పంచులు, డైరెక్టర్లు మండల కమిటీ నాయకులు, యూత్ కమిటీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సారంపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



తంగళ్లపల్లి, డిసెంబర్ 28, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య - నర్సయ్య గౌడ్ అధ్వర్యంలో శ్రీ భవానీ ఐ క్లినిక్ % డ% ఆప్టికల్ (సిరిసిల్ల) వారి సహకారంతో గ్రామ పంచాయతీ వద్ద ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసిన డాక్టర్లు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య , వార్డ్ మెంబర్ లు గుండి శారద, బుర్ర భారతవ్వ, రాధ వినయ్ , %ంఎ% .ఖాదర్, గ్రామ ప్రజలు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, గడ్డమీది శ్రీనివాస్, దాసరి అంజనేయులు, గుండి పర్శరాములు, ఎండి. హనీఫ్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, గుగ్గిళ్ళ అభిషేక్, దాసరి గణేష్, గుగ్గిళ్ళ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశంలో మండల ప్రజా సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే చర్చించాలీ



ఇల్లంతకుంట డిసెంబర్ 28(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మండల పరిధిలోని గ్రామాలల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది, మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి ఒగులాపూర్ మీదుగా వెళ్లే కెనాల్ పనులు పూర్తిగా కాకపోవడంతో రోడ్డు పూర్తి గుంతల మయమై బస్ లో ప్రయాణం చేయడానికి మహిళలు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ఇల్లంతకుంటలో డిగ్రీ కళాశాల లేకపోవడం తో 35 గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు సిరిసిల్ల,సిద్దిపేట, కరీంనగర్ జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు, డిగ్రీ ఉన్నత చదువులు చదవడానికి పట్టణాలకు వెళ్లలేక స్వస్తి పలుకుతూ బంగారు భవిష్యత్తు ను కోల్పోతున్నారు మన ఎమ్మెల్యే గారు అసెంబ్లీ సమావేశంలో మండల ప్రజా సమస్యలపై చర్చించి త్వరగా కెనాల్ పనులు పూర్తి చేసి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము, మండల ప్రజా సమస్యల పరిష్కారానికై అఖిల పక్షం పార్టీ ల నాయకులను,విద్యార్థి సంఘాల ప్రజలను ఏకం చేసి ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో,మామిడి విజయ్,మ్యాకల మల్లేశం,ఏనుగుల లింగన్న,తదితరులు పాల్గొన్నారు.

## సకల జన హితం కోసం గాలిపెల్లి కుమార్ శబరిమల యాత్ర




కరీంనగర్ డిసెంబర్ 28(నిజం చెపుతాం)ప్రముఖ సామజిక సేవా కార్యకర్త, మథర్ థెరిస్సా జాతీయ అవార్డు గ్రహీత మరోసారి సమాజంపై తనకున్న ప్రేమను చాటుకున్నాడు.సమాజ శ్రేయస్సు కోసం,సకల జనుల సంతోషం కోసం,శబరిమల అయ్యప్ప దీవెనలు కోరుతూ గాలిపెల్లి కుమార్ తన మిత్రులతో శబరిమల అయ్యప్ప దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయన ప్రయత్నాన్ని అందరూ ప్రశంసిస్తూ ఎంతగానో అభినందించారు.సమాజపై ఇతంటి ప్రేమ కరుణ చూపిస్తున్న గాలిపెల్లి కుమార్ నేడు మన మధ్య ఉ ండటం చాలా గర్వకారణం అని తెలిపారు.ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ.తన చివరి శ్వాస వరకు సమాజం కోసం,సాటి మనుషులు కోసం తన వంతు సహకారం అందిస్తూనే ఉంటానని తెలపడం జరిగింది.

## మరణించిన వారి కుటుంబాలకు పరామర్శించిన బెంద్రం.తిరుపతి రెడ్డి



ఇల్లంతకుంట డిసెంబర్28(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రం లో అకస్మాత్తుగా చనిపోయిన వారు ర్యాగటి రాజవ్వ కాసుపాక ఎల్లవ్వ మరియు పసుల కనుకవ్వ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికీ 50 కేజీ బియ్యం బస్తాలు బిటర్ ఫౌండషన్ ద్వారా సహాయాలు అందజేసిన బెంద్రం.తిరుపతి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడతూ.. పెద ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆపదోచ్చిన మీకు ఎల్లపుడూ మేమూ అండగా వుంటూ సహాయాలుచేస్తుంటామన్నారు కార్యక్రమంలోకాసుపాక.శంకర్,కాసుపాక.కిషన్, కోమటిరెడ్డి.అనీల్,భూమేష్ , కాసుపాక.దుర్గయ్య,కొమురయ్య,సురేష్,కరుణాకర్ రెడ్డి,అనిల్,అంతయ్య,చంద్రయ్య,భూమయ్య,శేకర్,వంశి.రాజయ్య,వెంకటేష్,రమేష్, పాముల.కృష్ణ, అంతగిరి.స్వామీ,మైసాయ్య,శ్రీకాంత్,శ్రీనివాస్,శంకర్,పాలుగోన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ రాధాకృష్ణకు సత్కారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 28..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం మండలం ద్రాక్షారామకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నరాల రాధాకృష్ణకు కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఐ బ్యాంక్ 19వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఐ బ్యాంకు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె.నరసింహ నాయక్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ వి శ్రీవిద్య, ఐ బ్యాంకు చైర్మన్ డాక్టర్ దామెర విజయలక్ష్మి, ఐ బ్యాంక్ సెక్రటరీ డాక్టర్ బాదం బాలకృష్ణల చేతుల మీదుగా రాధాకృష్ణను దుశ్శాలువా తో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. నేత్రదానం ప్రోత్సహించడానికి చేసిన కృషిని అభినందించారు.కార్యక్రమంలో ఐ బ్యాంకు కోశాధికారి దాసరి సాయి కృష్ణ, ట్రస్టీలు సీమకుర్తి పాపారావు, ప్రజల పార్టీ కనకరాజు, డాక్టర్ రావుల శ్రీరామ్, చెలికాని వెంకట సూర్యారావు, పైడా వెంకటనారాయణ, తేతలి రామకృష్ణారెడ్డి, పైడా సోమేశ్వరరావు, నేత్రదాతల కుటుంబీకులు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, పాత్రికేయులు రాధాకృష్ణకు అభినందనలు తెలియజేశారు.

## మంత్రి వాసంశెట్టి సుభాష్ చే రూ.70 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె.గంగవరం) చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో...డిసెంబర్ 28.. నిజం చెపుతాం న్యూస్.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలం భట్లపాలిక గ్రామంలో రూ.70 లక్షలతో నిర్మించనున్న బిటి, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం భూమి పూజ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.49.20 లక్షలతో నిర్మించనున్న బిటీ రోడ్డు, పీఎం ఏ జె వై పథకం కింద రూ.20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు కు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పంచాయతీరాజ్ డిఈ కె శ్రీనివాసరావు, ఎఈ యేసు రత్నం, కూటమి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రామచంద్రపురం నియోజవర్గంలో రూ.160 కోట్లుతో అభివృద్ధి పనులు చేపట్టామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షులు గెడ్డం పల్లపురావు, రవ్వా నాగభూషణం, గ్రామ సర్పంచ్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజన్ నేషనల్ మ్యాథ్స్ టాలెంట్ సెర్చ్ లో మెరిసిన జగతా జశ్వంత్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 28..నిజం చెపుతాం న్యూస్.. కె. గంగవరం మండలం కుందూరు గ్రామానికి చెందిన ఆరవ తరగతి విద్యార్థి జగతా జశ్వంత్ సాయివర్షిత్ రామానుజన్ నేషనల్ మ్యాథ్స్ టాలెంట్ చర్చ్ కాంపిటేషన్ పరీక్షలలో జిల్లా ద్వితీయ స్థానం సాధించినట్లు జస్వంత్ తండ్రి వీర వెంకట సత్యనారాయణ (దొరబాబు )తెలిపారు. ద్రాక్షారామ స్కై లార్క్ స్కూల్ నందు చదువుతున్న జశ్వంత్ కి చిన్నప్పటినుండి మ్యాథమెటిక్స్ పై ఆసక్తి ఎక్కువ అని సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జశ్వంత్ ను స్కూల్ మేనేజ్మెంట్, స్టాప్ విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్ లో జశ్వంత్ మరింత ప్రతిభ పాటవాలతో ముందుకు సాగాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో...డిసెంబర్ 28.. నిజం చెపుతాం న్యూస్...కృషా ,గోదావరి నదులపై ఆనకట్టలు నిర్మించి అన్నదాతల పాలిట దేవుడుగా నిలిచిన సర్ ఆర్థర్ కాటన్ దొర అపర భగీరధుడుగా చిరకాలం గుర్తుండిపోతారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కె గంగవరం మండలం మసకపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్ ఆర్ధర్ కాటన్ విగ్రహాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, గోదావరి డెల్టా ఛైర్మెన్ మూరల శెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, స్వఛ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సలాది రమేష్, బ్రహ్మపురి సొసైటీ అధ్యక్షులు గడ్డం పల్లపురావు (బన్నీ)ల సమక్షంలో మంత్రి సుభాష్ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ గోదావరి, కృషా నదులపై ఆనకట్టలు, కాలువల నిర్మాణం ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి, తెలుగు ప్రజల జీవితాల్లో సుసంపన్నత తీసుకువచ్చిన దూరద ృష్టి గల ఇంజనీర్ అని ప్రశంసించారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వ్యవసాయాభివ ృద్ధే లక్ష్యంగా పనిచేసిన కాటన్ దొర సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ఈ విగ్రహ ఆవిష్కరణ ద్వారా నేటి తరం ఆయన సేవలను స్మరించుకోవడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. గోదావరి డెల్టా ఛైర్మన్ మూరలచెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టుల అభివ ృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని ఈ సందరరేగా ఆయన స్పష్టం చేశారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ ఎంతో దూర దృష్టితో ఆనకట్టలు నిర్మించి అన్నదాతల గుండెల్లో సర్ ఆర్థర్ కాటన్ గూడు కట్టుకున్నారని కీర్తించారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ గోదావరి డెల్టా ప్రాంతా రైతాంగం, ప్రజలు సర్ ఆర్ధర్ కాటన్ కు రుణపడి ఉంటారని, ఆయన సేవలు స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, బిజెపి మండల అధ్యక్షులు కొప్పిశెట్టి చంద్రరావు, రేవు శ్రీను, కాటే సుబ్రహ్మణ్యం, అధికారులు, డీసీలు, టీసీలు, సొసైటీ డైరెక్టర్లు,రైతులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బ్రహ్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను మంత్రి సుభాష్, ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు-మంత్రి సుభాష్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో...డిసెంబర్ 28.. నిజం చెపుతాం న్యూస్... కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ పునాదులని, కష్టపడుతూ చురుకుగా పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాల పంపిణీ జరిగింది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ అమలు చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లినందుకుగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రశంసా పత్రాలు ఇచ్చి మరింత ప్రోత్సహించాలని నిర యించిన నేపథ్యంలో ఆదివారం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించడంలో నాయకులు, కార్యకర్తలు పోటీపడాలన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో కొనసాగాలని ప్రోత్సహిస్తూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జి లతోపాటు పలువురు కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజా రంజక పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల మన్ననలు పొందామన్నారు. ఇదే స్ఫూర్తితో అందరినీ సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతంకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్, కాజులూరు, కే గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, చవ్వాకుల నారాయణమూర్తి, మేడిశెట్టి రవికుమార్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, గరికపాటి సూర్యనారాయణ, స్వఛ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు , దిగుమర్తి వీరబాబు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో మధిర పట్టణం ఉరకలు పెట్టాలి

**- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం.**
**- మధిర నుంచే దేశానికి దిశా నిర్దేశం జరిగింది.**
**- ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కరెంటు.**
**- మధిర పట్టణ పేదల ఇళ్లకు త్వరలో భూమి పూజ.**
**- విద్య, టూరిజం హబ్ గా మధిర నియోజకవర్గం.**
**- మున్సిపల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.**



మధిర డీసెంబర్ 28, నిజం చెపుతా%శీ% స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు గొప్ప చరిత్ర కలిగిన పట్టణం మధిర.. ఈ పట్టణంలో అభివృద్ధీ ఉరకలు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. దేశ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగాన్ని కాపాడడానికి 86 మందితో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఏర్పడిన అదుతేమైన రోజు డిసెంబర్ 28 అని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర పట్టణ ప్రజల అవసరాలు డ్రైనేజీ ఇతర ఏ సేవలకైనా మాకోసం ఒక కార్యాలయం ఉంది, సిబ్బంది ఉన్నారు అన్న భావన కల్పించేందుకు ఈ భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. భారత స్వాతంత్ర సమరానికి పునాది పడింది మధిర పట్టణాల్లోనే, స్వాతంత్ర సమరయోధులకు ఆశ్రయము కల్పించింది ఈ పట్టణంలోని అని తెలిపారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన నాయకులు పుట్టిన చారిత్రాత్మక నగరం మధిర అన్నారు. పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని ఆవిష్కరించకుండా నిజాం ప్రభుత్వం నిషేధం విధిస్తే సర్దార్ జమలాపురం కేశవరావు సవాల్ విసిరి మారువేషన్లో మధిర నడిబొడ్డున మూడు రంగుల జెండా ఎగురవేశారని అది స్వాతంత్ర సూర్తేని రగిలించింది అని తెలిపారు. మధిర సమీపంలోని తొండలగోపవరం కేంద్రంగా నల్లమల గిరిప్రసాద్ నిజాం వ్యతిరేక పోరాటం నడిపారని తెలిపారు. గ్రంథాలయ ఉద్యమం ఆంధ్ర మహాసభలకు మధిర కేంద్రంగా కొనసాగిందని వివరించారు. దేశానికి అంతటికి ఒక సంవత్సరం ముందే స్వాతంత్రం వస్తే తెలంగాణ రాష్ట్రానికి 17 సెప్టెంబర్ 1948లో ప్రధానమంత్రి నెహ్రూ, హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల నాయకత్వంలో నిజాం నుంచి విముక్తి కల్పించి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారని తెలిపారు.ఒకపక్క ఏరు మరోపక్క చెరువుతో మధిర పట్టణం విస్తరణ సమస్యను ఎదుర్కొంటుంది జనం మాత్రం మధిరలో నివసించేందుకు పోటీ పడుతున్నారు ఈ సమస్యను పరిష్కరించేందుకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం, భూ సేకరణకు నిధులు కూడా కేటాయించామని తెలిపారు. మధిర పట్టణ విస్తీర నతో ఇండ్ల నుంచి డ్రైనేజీ నీరు బయటికి రాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్నట్టు తెలిపారు. ఇళ్లలోంచి వచ్చే నీటిని ట్రీట్మెంట్ చేసి బయటకి పంపుతాం, వరద నీటి కోసం మరో ప్రత్యేక వ్యవస్థను నిర్మిస్తాం తొందర్లోనే వాటికి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం సంబంధిత అధికారులు, వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అదనపు కలెక్టర్ ను ఈ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నియమించాం వారిపైన కలెక్టర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షిస్తారని తెలిపారు. వర్షం రాగానే కరెంటు స్తంభాలపై చెట్లు పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయి ఈ సమస్యను పరిష్కరించేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే ఎంత గాలి, వర్షం వచ్చిన కరెంటు సరఫరా నిలిచిపోవడం అనేది ఉండదని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్టే మధిర పట్టణంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తాం అన్నారు. ఎన్ని ఎక్కువ గ్రూపులు పెట్టుకుంటే అంత మంచిది, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్, సబ్బులు, అగరవత్తుల తయారీ వంటి కార్యక్రమానికి వారం రోజుల్లో భూమి పూజ చేయనున్నట్టు డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మధిర పట్టణం మన అందరిదీ పట్టణానికి సమీపంలో అమరావతి నగరం, బందర్ పోర్టు, రైల్వే ట్రాక్, నాలుగు గ్రీన్ ఫీల్డ్ హైవేలు వెళ్తున్నాయి ఇక్కడ ఉత్పత్తి చేసే వస్తువులన్నిటిని సులభంగా రవాణా చేసుకునే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. రాజకీయాలు ఎన్నికల వరకే మళ్లీ ఎన్నికలు మరో మూడు సంవత్సరాలకు జరుగుతాయి రాజకీయాలకు అతీతంగా మధిర పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం ఎవరికి ఏ ఆలోచన ఉన్న తనతో పంచుకోవాలని డిప్యూటీ సీఎం పట్టణ మేధావులు, డాక్టర్లు, లాయర్లు, జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. మధిర పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం పెద్ద ఎత్తున జరుగుతోంది, ఐదు చెరువులను అభివృద్ధి చేస్తున్నాం, జమలాపురం ఆలయాన్ని టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేస్తున్నాం అభివృద్ధి నియోజకవర్గంలో మొత్తంగా టెంపుల్, ఎకో టూరిజం అభివృద్ధి చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

# ఉచిత నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూరు డిసెంబర్ 28 (నిజం చెప్పుతాం) పశు సంవర్ధక శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉండేందుకు ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలని మడిపల్లి సర్పంచ్ నలుగూరి రామలింగం కోరారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆదివారం గొర్రెలు,మేకలకు సరాపర చేసే నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందరరేగా సర్పంచ్ రామలింగం మాట్లాడుతూ మట్టల మందు వినియోగంతో పశువుల్లో ఉండే పురుగులు నవారించబడుతాయన్నారు.తద్వారా వాటి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దిగబడులు కూడా పెరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు బాల్నే అశోక్,చిర్ర బోయిన యాకన్న,పశుసంవర్ధక శాఖ ఎల్ఎస్ఏ విజయభాస్కర్,రాంప్రసాద్,విఏ ఎల్లయ్య,గ్రామ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



తొర్రూరు డిసెంబర్ 28(నిజం చెప్పుతాం)పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు ఆదివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా కాంగ్రెస్ జెండాను పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూపరాయి పాలన బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విముక్తి చేసిన పార్టీ కాంగ్రెస్ అని,దేశ ప్రజల కోసం పుట్టిన పార్టీని కాపాడుకోవాలన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎనలేనివన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకం వల్ల గ్రామీణ పేదలకు ఉపాధి లభించిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన ఉపాధి హామీ పథకం పేదలకు నష్టం చేసేలా ఉందని విమర్శించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,చాపల అనిత బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,వివిధ గ్రామాల సర్పంచ్ లు బానోత్ శీను, బంగారు రమేష్, భానోత్ బిక్షపతి, నాయకులు గుండాల నరసయ్య, చిత్తలూరి శ్రీనివాస్,మంగళపల్లి రామచంద్రయ్య, గూడెల్లి రామచంద్రయ్య,దొంగరి శంకర్, రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్, దేవేందర్ రాజు,జలీల్, వెలుగు మహేశ్వరి,నడిగడ్డ శ్రీనివాస్, ముద్దసాని సురేష్,కుషాల్, ఎనగందుల శీను, మనోహర్, అనిత, రాణి, ఉపేంద్ర,అరవింద్, భవాని,చిదిరాల రవి, రవీందర్, రాజు, నడిగడ్డ మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచి కాంగ్రెస్..

**-ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం.**
**-ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపుపై జాతీయ రహదారి పై నిరసన..**





బయ్యారం:డిసెంబర్.28.(నిజం చెపుతాం)దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంతో పాటు,సామాజిక మార్పులకు,అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. ఆదివారం బయ్యారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలల్లో మధుకర్ రెడ్డి జెండా,సంజీవ్ రెడ్డి,సల్లగుండ్ల వెంకటనారాయణ ఆవిష్కరించారు.అనంతరం మహాత్మా గాంధీ పేరును తొలగించి,ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా బీజేపీ కుట్రలు చేస్తోందని జాతీయ రహదారి పై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ1885 డిసెంబర్ 28న ముంబైలో కేవలం 26 మందితో ప్రారంభమైన కాంగ్రెస్ ప్రస్థానం,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్వాతంత్ర్యం సాధించే స్థాయికి ఎదిగిందని.దేశంలో అసమానతలను తొలగించి, హిందూ-ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందించింది. ఆహార ధాన్యాల కొరత ఉన్న రోజుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చింది. భూమి లేని నిరుపేదలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు.విద్య, సాంకేతిక రంగాల్లో దేశాన్ని అగ్రగామిగా నిలపడంలో ఐఐటీలు నవోదయ,సెంట్రల్ స్కూల్స్ ఏర్పాటు కాంగ్రెస్ దూరద ృష్టికి నిదర్శనమని అన్నారు. బ్యాంకుల జాతీయీకరణ ద్వారా ఆర్థిక ఫలాలను సామాన్యులకు అందించామన్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చి, రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్కే దక్కుతుందన్నారు.పేదలకు కూలీ గిట్టుబాటు కాక ఇబ్బంది పడుతున్న సమయంలో, ఎలాంటి అల్లర్లు లేకుండా 'మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని' తెచ్చింది కాంగ్రెస్సేనని మధుకర్ రెడ్డి అన్నారు.అయితే, నేటి కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ పేరును తొలగించి, పథకాన్ని నిర్వీర్యం చేసేలా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణతో ముందుకెళతాం అన్నారు.పార్టీ చేసిన త్యాగాలు, పేదలకు అందించిన పథకాలను వివరిస్తాం అన్నారు.పేదలకు మేలు చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి,వీరబోయిన సంపత్,చెరుకుపల్లి నర్సయ్య,నాగరాజు,సుమన్,పగడాల శ్రీను,పార్వతి,ఉపేందర్, తిరుమల సంజీవ రెడ్డి,సల్లగుండ్ల వెంకటనారాయణ,నిర్మల రెడ్డి,కొత్త వినయ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మండల వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం.





బయ్యారం:డిసెంబర్.28.(నిజం చెపుతాం)నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు.బయ్యారం రైతు వేదికలో ఏడిఏ శ్రీనివాసరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడింది.యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటీపీ వస్తుంది.ఆ ఓటీపీ ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుంది.దీనివల్ల అవకతవకలకు తావుండదు. రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల డీలర్స్ ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో ఉంది. బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలి, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు. భూమి విస్తీరం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుంది.ఈ యాప్ ద్వారా పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు,ఆర్ఓఎఫ్ఆర్ పాస్ బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్ బుక్ లేని రైతులు (సంబంధిత ఏఈఓ ను సంప్రదించడం ద్వారా), మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడింది.భూమి విస్తీరాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది. దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు మరియు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుంది.మండలంలో రైతులు సహకరించి ఈ యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ.శ్రీనివాసరావు తెలిపారు.ఈ యాప్ పై గురిమెల్ల, గౌరారం,ఉప్పలపాడు,బాలాజీ పేట, బాల్యతండ,వెంకట్రాంపురం, జగ్గుతండా,బయ్యారం రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు, సొసైటీ సెక్రటరీ,సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యం.



తొర్రూరు డిసెంబర్ 28(నిజం చెప్పుతాం) ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అమ్మాపురం గ్రామంలో బీజేపీ తరుపున గెలుపొందిన ఉప సర్పంచ్ గా సిరిపాటి విశాల్ మరియు వార్డు సభ్యులుగా పురాణపు బూబా మహేష్, గంధం యాకమ్మ లను బీజేపీ తొర్రూరు రూరల్ మండలం శాఖ అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆద్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ కేవలం పట్టణాలకే పరిమితమైనది అని విష ప్రచారం చేసిన పార్టీలకు దిమ్మతిరిగే విధంగా తెలంగాణ ప్రజలు తీర్పునిచ్చారు అని, బీజేపీ నుంచి వేయి మంది సర్పంచులు, పన్నెండు వందల మంది ఉప సర్పంచ్ లు మరియు పదివేలకు పైగా వార్డు సభ్యులుగా గెలిచి కనీవినీ ఎరుగని రీతిలో విజయం సాధించి చరిత్ర సృష్టించారని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు డెబ్బై రెండు మంది సర్పంచులుగా, నూటయాభై మంది వార్డు సభ్యులుగా పోటీ చేశారు అని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం డైరెక్ట్ గా గ్రామపంచాయతీల అకౌంట్ లో నిధులు జమ చేస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని,15వ ఆర్థిక సంఘం నిధుల క్రింద తెలంగాణ లో మూడు వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుంది అని, గ్రామాల్లో జరిగే ప్రతీ అభివృద్ధి పనికీ కేంద్రం సంపూర సహకారం అందిస్తుంది అని తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే బీజేపీ తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యం అవుతుంది అని తెలిపారు.ఈసన్మాన కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు,అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్,మండల ప్రధాన కార్యదర్శి కొండా యాకన్న, కిన్నెర రాజ్ కుమార్, కడెం పాండు,డొనుక శ్రీరాములు, కిన్నెర శ్రీనివాస్, మహేష్,సతీష్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# సింగరేణి భవన్ లో ఐఎన్టీయుసి మీటింగ్ పెట్టడాన్ని దుర్మార్గమైన చర్య

**- సంస్థ ను,కార్మికుల కు అవమానం**
**- సి అండ్ ఎండి కుర్చీలో కూర్చుని అగౌరవ పరిచిన జనక్ ప్రసాద్**





రామగుండం డిసెంబర్ 28,( నిజం న్యూస్)ఐఎన్టీయుసి మీటింగ్ కోసం సింగరేణి భవన్ ను అనుమతి ఇచ్చిన అధికారుల పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్.ఏఐటీయుసి ఉప ప్రధాన ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు సింగరేణి భవన్ లో ఐఎన్టీయుసి యూనియన్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అని, ఐఎన్టీయుసి సమావేశం ఏర్పాటు కోసం సింగరేణి భవన్ ను అనుమతి ఇచ్చిన అధికారుల పై యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటీయుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో.. వారు పాల్గొని మాట్లాడుతూ,135 ఏండ్ల సింగరేణి చరిత్ర లో ఏ యూనియన్ సింగరేణి భవన్ లో సమావేశాలు పెట్టిన సందరాలేు లేవని వారు పేర్కొన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అండ చూసుకుని ఐఎన్టీయుసి నాయకులు జనక్ ప్రసాద్ వారి కార్యకర్తల సమావేశం ఏర్పాటు కోసం సింగరేణి భవన్ ను అక్రమంగా వాడుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని,ఇది సింగరేణి కంపేనీ ని,కార్మికుల ను మరియు సి అండ్ ఎండి ని అవమానపరిచి,అగౌరవ పరిచారని వారు పేర్కొన్నారు.కార్మికుల సమస్యల పై సమీక్ష నిర్వహించేందుకు సింగరేణి భవన్ లో జరిగిన ఐఎన్టీయుసి కార్యకర్తల సమావేశంలో సి అండ్ ఎండి కుర్చీలో జనక్ ప్రసాద్ కూర్చొని,సమీక్ష నిర్వహించడాన్ని అధికార అహాంకారం మని దీని పై కార్మిక వర్గం కన్నెర్ర చేస్తున్నారని వారు పేర్కొన్నారు.ఐఎన్టీయుసి కి సమావేశం ఏర్పాటు కోసం సింగరేణి భవన్ ను అనుమతి ఇచ్చిన అధికారుల పై యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా డిసెంబర్ 26 న సింగరేణి కార్మికులకు చెందిన సమస్యల పరిష్కారం కోసం డైరెక్టర్ ఫా తో మాట్లాడి మెప్పించడం జరిగిందని ముఖ్యంగా రిటైర్డ్ ఉ ద్యోగులకు క్వార్టర్ ఖాళీ తో సంబంధం లేకుండా 34 శాతం లాభాల్లో వాటా మరియు దీపావళి బోనస్ చెల్లిస్తారని, మైనింగ్ స్టాఫ్ కు అన్ ఫిట్ ఐన వారికి సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు అంగీకరించారని,ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో విధులకు హాజరు ఐన సింగరేణి ఉద్యోగులకు ఓ.డి ఇచ్చేందుకు అంగీకరించారని తెలిపారు.మిగతా కార్మిక సమస్యల పరిష్కారం కోసం జనవరి లో జరిగె స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో.. చర్చించి నిర యం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందని వారు తెలిపారు. అదేవిధంగా 2026 నూతన సంవత్సరం మరియు సంక్రాంతి సందరేగా కార్మిక వర్గానికి ఏఐటీయుసి శుభాకాంక్షలు తెలపడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో.. ఏఐటీయుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,అర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను,ఉపాధ్యక్షులు మాదన మహేష్,ఏఐటీయుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్,నాయకులు బోగ సతీష్ బాబు,దొంత సాయన్న,బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్,బలుసు రవి,చెప్యాల భాస్కర్, నాయిని శంకర్,గుర్రం ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో మానవత్వం-ప్రమాద స్థలంలో మానవీయ స్పందన

**- ట్రాఫిక్ నియంత్రణతో పాటు, ప్రాణరక్షణలో ముందుండి ప్రమాద బాధిత మహిళను ఆసుపత్రికి చేర్చిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్**



రామగుండం డిసెంబర్ 28, (నిజం న్యూస్)రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో.. మోటార్సైకిల్పై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు వెంటనే స్పందించి గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అలాగే ప్రమాదానికి కారణమైన కారును,డ్రైవర్ను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు.విధుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మానవత్వాన్ని చాటుతూ..ఇన్స్పెక్టర్ చూపిన చొరవను స్థానికులు అభినందించారు.ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు ప్రజల భద్రతతో పాటు,ప్రాణరక్షణలోనూ ముందుంటారనే నమ్మకం ప్రజల్లో మరింత బలపడిందని వారు పేర్కొన్నారు.

# గార్లలో ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు



గార్ల, డిసెంబర్ 28, నిజం న్యూస్: - భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావే దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ, ఆధ్వర్యంలో తాళ్ల పల్లి కృషా గౌడ్ అధ్యక్షతన, స్థానిక నెహ్రూ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గార్ల మండల కాంగ్రెస్ అధినేత, వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుండా వెంకట్ రెడ్డి, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శ్రీమతి శంషాద్ బేగం, మాట్లాడుతూ దేశ సమగ్రత సమైక్యత కోసం పనిచేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ ఆవిరవేంచి నూటా నలబై సంవత్సరాలు గడిచిన సందరేగా, జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ దానిలో గాంధీ గారి పేరు విస్మరించిన బిజెపి ప్రభుత్వం గద్దె దిగేంతవరకు దేశవ్యాప్త ఆందోళన చేపట్టాలని, గతంలో రైతుల మీద నల్ల చట్టాలను తీసుకువచ్చి, రైతుల హక్కులను కాలరాసే క్రమంలో దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలకు దిగివచ్చిన విధంగా తిరిగి మహాత్మా గాంధీ గారి పేరును చేర్చేంత వరకు దేశవ్యాప్త ఆందోళన కు సిద్ధమని పాల్గొన్న నాయకులు తెలిపారు. స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మహాత్మా గాంధీ బొమ్మతో ప్రతిన బునారు. ఈ కార్యక్రమంలో గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతి రామ్ నాయక్, పల్లా నర్సయ్య, గార్ల మండలం కాంగ్రెస్ నాయకులు బానోత్ హాతిరాం నాయక్, సీనియర్ నాయకులు దీకొండ రాము, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ యాకోబ్ పాషా, రామ్ కుమార్, కోలా కుమార్ గౌడ్, మహమ్మద్ మోహిన్ ఖాన్, ఉపేందర్ రెడ్డి ఏసుమల రాజశేఖర్, సతీష్ స్వామి, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్ గులగట్టు బాబు, భాను జవహర్ లాల్ నాయక్, సర్వేశ్నాయక్, మహారాజ్, సత్తార్మియా, ఐలేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నట్టు కృష గౌడ్ తెలిపారు.

# రోడ్డుకు ఇరువైపులా మరుగుదొడ్డి వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు రామన్న కుంట తండ



సర్పంచ్ గుగులోతు రేణుక-వీరన్న కు ఫిర్యాదు చేసిన ఉ ప్పుతండా వార్డ్ మెంబర్ భూక్యా మమత%--%వెంకన్న.

నెక్కొండ మండలం 28 డిసెంబర్ 2025(నిజం చెపుతాం న్యూస్ ):రామన్న కుంట తండ గ్రామ పరిధిలోని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ప్రజలు మరుగుదొడ్డి అవసరాల కోసం రోడ్డుపైకి వెళ్లడం వల్ల రోడ్డువెంబడి ప్రయాణించే ప్రజలు, ఉ ప్పు తండ, రెసులబోడు తండ,నడుచుకుంటూ వెళ్లే విద్యార్థులు మరియు వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప్పుతండా వార్డ్ మెంబర్ భూక్యా మమత %--% వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందరేగా వారు గ్రామ సర్పంచ్ గుగులోతు రేణుక - వీరన్న అధికారికంగా ఫిర్యాదు చేశారు. రోడ్డుకు ఇరువైపులా మరుగుదొడ్డి పోవడం వల్ల తీవ్ర దుర్వాసన వ్యాపిస్తూ, మహిళలు, వృద్ధులు, పిల్లలు మరియు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. అలాగే పరిశుభ్రత లోపించడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం కూడా ఉ ందన్నారు.గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉ ంచుకొని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి రోడ్డుకు దూరంగా శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, అలాగే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచ్ను వారు కోరారు.పై స్థాయి అధికారుల వరకు వెళ్లకుండా గ్రామ స్థాయిలో నే పరిష్కారం అయ్యే విధంగాఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకొని ప్రజలకు ఉపశమనం కలిగించాలని గ్రామస్తులు కూడా కోరుతున్నారు.

# నర్సంపేట డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా మహారక్తదాన శిబిరం

**- 300 మందికి పైగా పాల్గొన్న రక్తదాతలు**
**-'రక్తదానం ప్రాణదానం'కు నిదర్శనం**





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 28(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని డఫోడిల్స్ ఉన్నత పాఠశాలలో ఆదివారంకీ.శే. శ్రీమతి అరుణ మేడం (శకుంతల నాయర్) గారి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంప్రదాయం మేరకు ఈ సంవత్సరం కూడా మహారక్తదాన శిబిరం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా రక్తదాతలు స్వఛ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి మానవత్వానికి మారు పేరుగా నిలిచారు. "రక్తదానం %--% జీవదానం", "మానవ సేవే మాధవ సేవ" అనే నినాదాలను కార్యరూపంలోకి తీసుకువచ్చారు.పాఠశాల చైర్మన్ శ్రీ చింతల నరేందర్ గారి పిలుపు మేరకు తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, ఇతర పాఠశాలల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా రక్తదానం చేయడం విశేషం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా జీజీపీ సెక్రటరీ శ్రీ గోగుల రాణాప్రతాప్ గారు రక్తదాతలను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ సందరేగా పాఠశాల చైర్మన్ శ్రీ చింతల నరేందర్ గారు మాట్లాడుతూ,"మీరు ఈ రోజు ఇచ్చిన ప్రతి రక్త బొట్టు మరో ప్రాణాన్ని కాపాడుతుంది. ఇది అత్యున్నతమైన మానవ సేవ" అని పేర్కొంటూ, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీలు శ్రీమతి కీర్తన %--% రోహిత్ గార్లు, ప్రిన్సిపాల్ శ్రీ అజీమోద్దీన్, అకాడమిక్ డీన్ శ్రీమతి ఇందుమతి, వైస్ ప్రిన్సిపాళ్లు శ్రీమతి రీటా, విజయలక్ష్మీ, ఇంచార్జీలు శ్రీమతి శశికళ, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారుడఫోడిల్స్ పాఠశాల నిర్వహించిన ఈ మహారక్తదాన శిబిరం నర్సంపేట పట్టణానికి గర్వకారణంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు.

# ఇచ్చిన హామిని నెరవేర్చిన సర్పంచ్ అనిత- నర్సింహా రావు హర్షం వ్యక్తం చేస్తున్న వృద్ధులు, వికలాంగులు



**- ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామిని నిలబెట్టుకున్నారు**
**- పీచర సర్పంచ్ మరిజె అనిత నరసింహారావు రావు**

వేలేర్ డిసెంబర్ 28(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం పీచర ఆమ్లెట్ గ్రామం అయిన వేములపల్లి కి చెందిన వృద్ధులు,వికలాంగులు ప్రతి నెల పింఛన్ డబ్బులు పీచర కు వచ్చి తీసుకుంటూ ఇబ్బందులు పడేవారు. అయితే ఇటీవల జరిగిన సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ అనిత నరసింహారావు ప్రతి నెల ఒకరోజు వేములపల్లె కు వచ్చి వికలాంగులకు, వృద్ధులకు, ఒంటరి,, వితంతులకు పింఛన్ ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఈరోజు అనగా ఆదివారం 28.12.2025 రోజున పోస్ట్ మాస్టర్ వేములపల్లి లో పింఛన్ దారులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందరేగా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ అనిత కు పలువురు వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుడికందుల ప్రశాంత్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జానీ, మహమ్మద్ హరీఫ్ గ్రామస్తులు, వృద్ధులు పింఛను దారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం..




రామగుండం డిసెంబర్ 28,( నిజం న్యూస్) డిసెంబర్ 12 న న్యూ ఢిల్లీలో జరిగిన అఖిల భారత దళిత్ సమ్మిట్ లో రామగుండం ప్రాంతానికి చెందిన మాల మహానాడు అధికార ప్రతినిధి కడమండ శ్రీహరికి భారతీయ దళిత సాహిత్య అకాడమీ,న్యూ ఢిల్లీ వారిచే డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డ్- 2025.అవార్డు ను ప్రదానం చేయడం జరిగింది.ఈ సందరాన్నీ పురస్కరించుకొని, ఆదివారం గోదావరిఖనిలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పూల మాల మరియు శాలువతో ఘనంగా సన్మానించారు.అనంతరం హరీష్ రెడ్డి మాట్లాడుతూ...ఈ సమాజంలో పేరుకు పోయిన కుల వివక్ష పై పోరాటం చేస్తూ జాతి అభ్యున్నతికి పాటుపడుతున్న శ్రీహరి కి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో..బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా,మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి బొబ్బిలి సతీష్ మెరుగు చంద్రమౌళి మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి,యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్,అల్లి గణేష్,శ్రీ హరి,బోట్ల పోషం, నీలం భిక్షపతి,నడిపల్లి సాయి,ఎండీ.అత్తరుదిన్. రహమాన్,గొర్రె నర్సింగ్,గొర్రె శంకర్,యువరాజ్ నేత,ఉదయ్,శ్రీనివాస్ రావు,బొడ్డుపల్లి రాజు, మోబిన్,కొండ సురేష్, పోయిల రవి,అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్

**- మహిళా మండలి సమాఖ్య భవనం తీర్మాన పత్రం అందచేస్తున్న గ్రామ సర్పంచ్ కూరపాటి అశోక్**

వేలేరు డిసెంబర్ 26(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం శాలపల్లి గ్రామం లో గత కొన్నేళ్లుగా మహిళా మండలి సమాఖ్య భవనం లేక పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎన్నికల వేళ మహిళా సాధికారత పై ఇచ్చిన మాట ప్రకారం “భవన నిర్మాణం” తీర్మాన పత్రాన్ని మహిళా ప్రతినిధులు శ్రీమతి వివోఏ స్వరూప శాలపల్లి ఆదర్శ గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు శ్రీమతి మండల లావణ్యకు అందచేస్తున్న “శాలపల్లి” గ్రామ సర్పంచ్



కూరపాటి అశోక్ మరియు ఉపసర్పంచ్ ఎర్రగొల్ల రమేష్ గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ తీర్మానం పత్రం అందచేశారు.

## కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిరావే దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

రామగుండం డిసెంబర్ 28, (నిజం న్యూస్) గోదావరిఖని పట్టణంలో..కాంగ్రెస్ పార్టీ 141 వ,ఆవిరావే దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో.. ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, మునిసిపల్ అధ్యక్షుడు బొంతల రాజేష్ హాజరై, స్థానిక శివాజీ నగర్ వద్ద పతాకావిష్కరణ చేసి ప్రసంగిస్తూ..దేశంలో ఆనకట్టలు,బ్యాంకుల ప్రైవేటీకరణ,ఐటీ రంగాన్ని విస్తరించింది.కాంగ్రెస్ పార్టీ అని దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన,చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని కొనియాడారు.ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా..పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో...కాలువ లింగస్వామి, ముస్తఫా,బొమ్మక రాజేష్,పిక



శ్రీనివాస్, కొప్పుల శంకర్, కుడిదల శివ,ఉదయ్,కనుకుంట్ల అశోక్,దాసరి ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బాధితులకు త్వరలోనే న్యాయం చేస్తాం

**- మంత్రి శ్రీధర్ బాబు**

రామగుండం డిసెంబర్ 28,( నిజం న్యూస్)సింగరేణిలో మారుపేర్లు,విజిలెన్స్ పేరిట పెండింగ్‌లో ఉన్న కేసుల బాధితులు ఆదివారం డిసెంబర్ 28,హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో సింగరేణి మారుపేర్లు,విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి,తమ గోడును వెళ్లబోసుకున్నారు.గత అనేక ఏళ్లుగా.. సింగరేణి యాజమాన్యం విజిలెన్స్ విచారణల పేరుతో తమ ఉద్యోగాలను పెండింగ్‌లో పెట్టిందని, దీనివల్ల తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వారు మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు.తమ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద ృష్టికి తీసుకువెళ్లి,శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ..మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు.దీనిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు.కార్మికులు ఎవరూ అధైర్యపడవద్దని, కార్మికుల పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనే,ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ విషయమై రాబోయే రెండు రోజుల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, ఐఎన్‌టీయూసీ



యూనియన్ నాయకులతో కలిసి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా, చర్చించనున్నట్లు మంత్రి తెలిపారు. భూపాలపల్లి సభ సాక్షిగా..సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని త్వరలోనే నెరవేరుస్తామని, బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో..ధనాడ రాజు,పార్థపల్లి హరీష్,రామిళ్ళ సందీప్,ఇంజపల్లి ఓం ప్రకాష్,వెంపటి సతీష్, కొమురమ్మ,సాయి కుమార్ మరియు మారుపేర్ల కార్మికుల పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో ప్రధాన రహదారి నిర్మాణానికి శ్రీకారం..





రామగుండం డిసెంబర్ 28, (నిజం న్యూస్) ఎల్కపల్లి పల్లి (ఆర్ ఎఫ్ సి ఎల్) గేట్,మహాత్మా గాంధీ విగ్రహం నుండి, పెంచికలపేట్ గ్రామం వరకు,రామగుండం ఎమ్మెల్యేకీ వినతి పత్రం ద్వారా.. తెలియపరచడంతో ఎమ్మెల్యే చొరవతో ఈ ప్రాంత ప్రధాన రహదారి వాహనదారులు ఇబ్బంది పడుతున్న,సమస్యను రాష్ట్ర మంత్రి,దుద్దిల్ల శ్రీధర్ బాబు ద ృష్టికి తీసుకు వెళ్లడంతో..ఈ ప్రాంత రోడ్డు నిర్మాణానికి 9 కోట్ల 90 లక్షల రూ.డి ఎం ఎఫ్ టి గ్రాంట్ ద్వారా..డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా..రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి మరియు ఎమ్మెల్యేకి,ఈ ప్రాంత మాజీ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్,ప్రజల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## పోచంపల్లిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావే దినోత్సవం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 28 (నిజం చెపుతాం):- యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావే దినోత్సవం సందర్భంగా పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు



యాదిరెడ్డి, నోముల బసవరెడ్డి, మెరుగు శశికళ, మక్తల నరసింహ, చేరాల సుదీర్, గ్యార సందీప్, కుక్క వంశీ యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

## పీకేఆర్‌కు ఘనంగా నివాళులర్పించిన కేటీఆర్

హైదరాబాద్: దివంగత ప్రజానేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీజేఆర్ 18వ వర్ధంతి వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఖైరతాబాద్ చౌరస్తాలో పీజేఆర్ 18వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటూనే, ప్రజల ప్రయోజనాల కోసం సొంత ప్రభుత్వాన్ని నిలదీసిన ధైర్యశాలి పీజేఆర్ అని గుర్తుచేశారు. ముఖ్యంగా క ృష్ణా జలాలు తెచ్చి హైదరాబాద్ దాహార్తి తీర్చాలనే నినాదంతో ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.హైదరాబాద్ నగరాభివ ృద్ధికి, పేదల సంక్షేమానికి పీజేఆర్ చేసిన క ృషి చిరస్మరణీయమని కేటీఆర్ కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అదుతే అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఉంటే, పీజేఆర్ గుండె ఆనందంతో పులకించిపోయేదని కేటీఆర్ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరాభివ ృద్ధిపై పీజేఆర్ కి ఉన్న విజన్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిజం చేసిందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల నాయకులు ఏ పార్టీకి చెందిన వారైనా, ప్రజా సేవలో పీజేఆర్ చూపిన నిబద్ధతను, శ్రద్ధను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సేవలోనే కన్నుమూసే అరుదైన భాగ్యం పీజేఆర్ కి దక్కిందని



ఆయన వ్యాఖ్యానించారు.పీజేఆర్ ఆశయాలను ఆయన సుపుత్రుడు, మాజీ శాసనసభ్యుడు విష్ణు వర్ధన్ రెడ్డి సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కేటీఆర్ ప్రశంసించారు. ఒకవైపు జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయాన్ని పీజేఆర్ ఆలోచనలకు అనుగుణంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ అభివ ృద్ధి చేయడంతో పాటు, మరోవైపు హైదరాబాద్ నగర ప్రజల సంక్షేమంలో విష్ణు తనదైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఏ తండ్రికైనా తన సంతానం ఇచ్చే గొప్ప ట్రిబ్యూట్ వారి ఆశయాలను కొనసాగించడమేనని, ఆ విషయంలో విష్ణు వర్ధన్ రెడ్డి సఫలమయ్యారని కేటీఆర్ అభినందించారు.

## డెస్క్ జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాం

**- బస్ పాస్ లతో సహా ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయిస్తాం**

**- అవాస్తవాలతో కొందరు తప్పుద్రోవ పట్టిస్తున్నారు**

**-టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ**




హైదరాబాద్:డిసెంబర్28 జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 70 ఏళ్లుగా పాటుపడుతున్న తమ సంఘం డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, బస్ పాస్ లతో సహా అన్ని సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేసేందుకు తాము ప్రభుత్వంతో చర్చించి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టులను ఇతర జర్నలిస్టులను తాము వేరుగా చూడడం లేదని, వారికి కూడా బస్ పాస్ లతో సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తప్పకుండా వర్తింప చేయిస్తామని అన్నారు.ఆదివారం బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ముఖ్యుల సమావేశానంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 10 ఏళ్ల కాలంలో డెస్క్ జర్నలిస్టులకు కొంతమందికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని, కానీ ఇప్పుడు తాము డెస్క్ లో పనిచేసే జర్నలిస్టులందరికీ మీడియా కార్డులు అందించేందుకు క ృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డుతో పాటు ఇతర సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా క ృషి చేస్తామన్నారు. అదేవిధంగా నానాటికి జర్నలిజంలో అడుగంటుతున్న విలువలను పెంపొందించేందుకే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 252 జీవోను తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఉనికి చాటుకోవడానికి కొన్ని సంఘాలు, డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందంటూ గగ్గోలు పెట్టడంలో వాస్తవం లేదని, అబద్దాలు, కల్పితాలతో వాళ్ళు చేస్తున్న అపోహలు నమ్మవద్దని ఆయన జర్నలిస్టులను కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జర్నలిస్టులకు ఇచ్చిన అక్రిడేషన్ కార్డులు ఎంతవరకు పని చేశాయో, దానికి కారణం ఎవరన్నది ప్రతి జర్నలిస్ట్ కు తెలుసునన్నారు. జర్నలిస్టులను తీవ్ర నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న సంఘాలే నేడు జర్నలిస్టులకు మేలు జరుగుతోందంటే ఓర్చుకోలేకనే రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే పోరాటం చేసే ఏ సంస్థలకైనా, ఏ సంఘాల కైనా టియుడబ్ల్యూజే మద్దతు ఉంటుందని, అయితే ఆ పోరాటం సహేతుకమైనది అయి ఉండాలన్నారు. 252 జీవో తో 13వేల అక్రిడేషన్ కార్డులు తగ్గుతున్నట్లు ఆందోళన చేస్తున్న సంఘానికి ఎవరు చెప్పారని ఆయన ప్రశ్నించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డులు అందేలా చేయడమే టియుడబ్ల్యూజే ప్రధాన ధ్యేయం అన్నారు. 1996 సంవత్సరానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 వేల అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఉండేవని, అప్పటి తమ సంఘం ప్రభుత్వంతో కొట్లాడి గ్రామీణ విలేకరులందరికీ మండలాల వారీగా అక్రెడిటేషన్లు ఇప్పించిన చరిత్ర తమకు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 3వేల అక్రెడిటేషన్ లను 12వేలకు పెంచిన ఘనత తమ సంఘానిదేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చామని గొప్పలు చెబుకుంటున్న మిత్రులు , పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అదే సంఖ్యలో అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారన్న విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు. కార్డుల సంఖ్య ముఖ్యం కాదని, ఆ కార్డులతో ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసారో, వాటి కోసం ఎన్ని ఉద్యమాలు చేసారో చెబితే బాగుంటుందన్నారు. 252 జీవో తెచ్చి జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని విమర్శించడం సరైంది కాదన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏడుగురు ప్రముఖులైన పాత్రికేయులతో కమిటీ ఏర్పాటై, ఐదారుసార్లు సమావేశమై మార్గదర్శకాలు రూపొందించిన విషయం గగ్గోలు చేస్తున్న మిత్రులకు తెలియదా? అని విరాహత్ ప్రశ్నించారు. సమాచార శాఖ కమిషనర్ తో పాటు ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు కే.శ్రీనివాస్, ది హిందూ పత్రిక పొలిటికల్ ఎడిటర్ రవికాంత్ రెడ్డి, వి6 వెలుగు పత్రిక సీఈవో అంకం రవి, సియాసత్ ఎడిటర్ ఆమెర్ అలీ ఖాన్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకుడు కె.ఎన్.హరి తదితరులతో వేసిన కమిటీ రూపొందించిన నిబంధనల మేరకే 252 జీవో వచ్చిందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల నియమ నిబంధనలు రూపొందించేందుకు సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ సూచించిన సిఫార్సులను అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. రామచంద్ర మూర్తి కమిటీ సిఫార్సులకు భిన్నంగా తీసుకువచ్చిన 239 జీవో తో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే అప్పటి మీడియా అకాడమీ చైర్మన్, ఆయన సంఘం ఎందుకు నోరెత్తలేదన్నారు. ఆ జీవోతో చిన్న మధ్య తరహా పత్రికలకు, ఉర్దూ పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దాదాపు 4500అక్రెడిటేషన్ కార్డులు తొగించబడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణకు చెందిన యాజమాన్యాలు స్థాపించిన రెండు ప్రధాన పత్రికలకు అక్రెడిటేషన్లను అడ్డుకున్నది ప్రస్తుతం ఆందోళన చేస్తున్న సంఘమేనని విరాహత్ ఆరోపించారు. ఆ విషయంలో ప్రెస్ కౌన్సిల్ ను ఆశ్రయించి, ఆ పత్రికలకు న్యాయం చేసిన ఘనత తమ సంఘానిదే అని ఆయన గుర్తుచేసారు. అయితే గతంలో రాష్ట్రంలో జారీచేసిన దాదాపు 3 వేల అక్రెడిటేషన్ కార్డులు జర్నలిజం వ ృత్తితో సంబంధం లేని వారి చేతుల్లో ఉన్నట్లు తమ సంఘానికి అందిన ఫిర్యాదుల్లో తేలిందన్నారు. అడ్డదారుల్లో అక్రెడిటేషన్లు పొందిన వారే జర్నలిస్టులుగా చలామణి అవుతూ, ఇసుక వ్యాపారులను, రైస్ మిల్లర్లను, బిల్డర్లను, ఇతర వ్యాపారులను బెదిరిస్తూ పోలీసులకు చిక్కారని, వారిపై కేసులు నమోదు కావడం జర్నలిజం విలువలను మంటగలిపిందన్నారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందంటూ ఆందోళనకు దిగిన ఆ సంఘం రాష్ట్ర కీలక నాయకుని కుటుంబ సభ్యులు నలుగురు మీడియా ఏజెన్సీ పేరుతో అక్రిడేషన్ కార్డులు పొందారని, అదే సంఘానికి చెందిన మరో రాష్ట్ర నాయకుని కుమారుడు యాదాద్రి భువనగిరి జిల్లా లోని ఓ గ్రామ సర్పంచ్ గా వ్యవహరిస్తున్నప్పటికీ, అతనికి జర్నలిస్టు అక్రిడేషన్ కార్డు ఇవ్వడంపై తమ సంఘం ఆందోళన చేసి ఆ కార్డును రద్దు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో పనిచేసే బాయ్ కి కూడా ఓ పత్రికా బ్యూరో కార్డు అందించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి పద్ధతుల్లో అక్రెడిటేషన్ కార్డులు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, వాటికీ గౌరవం దక్కించే ఉద్దేశంతోనే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో 252 జీవో ను తెచ్చారని ఆయన పేర్కొన్నారు. అక్రెడిటేషన్ కార్డులతో రిపోర్టర్లకు, డెస్క్ జర్నలిస్టులకు ఇంతకాలం ఏలాంటి ప్రయోజనం చేకూరలేదని, కనీసం ఇప్పుడైనా సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి, అక్రెడిటేషన్, మీడియా కార్డులు పొందే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రయోజనాలు చేకూర్చేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 252 జీఓ లో ఉన్న కొన్ని లోటు పాట్లను తాము గుర్తించామని, వాటిని సవరించేందుకు ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన స్పష్టం చేసారు. ఏది ఏమైనా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు, మీడియా కార్డులు అందించేందుకు తమ సంఘం తీవ్రంగా క ృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ ఇటీవల తమ సంఘం సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు రెండు వేల మంది జర్నలిస్టులతో నిర్వహించిన మహా ధర్నాతో ప్రభుత్వం దిగివచ్చి యుద్ధప్రాతిపదికన జీవో జారీ చేసిందన్నారు. అయితే ఆస్తిత్వం కోసం, ఉనికిని చాటుకోవడానికి ఒక సంఘం తమ సంఘ జాతీయ నాయకుడిపై దుష్ప్రచారం చేస్తూ అలజడి స ృష్టించడం సహించరానిదన్నారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో వర్కింగ్ జర్నలిస్టులకు అందిన సంక్షేమ పథకాలన్నీ తమ సంఘం పోరాట ఫలితమేనన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యాణ రాములు, ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వరకాల యాదగిరి, జి. మధు గౌడ్, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ. రాజేష్, తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు,ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.